నవంబరు నెల భారతి
వెలువడింది!
సాంఘిక, విజ్ఞాన, సారస్వతి విషయములపై రచనలతో కథలతో విమర్శలతో వెలువడు ఉత్తమ శ్రేణి మాసపత్రిక.
తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 302075
FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 51 : సంచిక 216

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

బుధవారం 11-11-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

ఆహార సమస్యపై ప్రభుత్వంతో వర్తకులు సహకరించకపోతే కఠిన చర్యలు

తిరుపతి సభలో ప్రధాని హెచ్చరిక:

స్త్రీలకళాశాలహాస్టల్ కుప్రారంభోత్సవం

ఆర్డినెన్స్ తు. చ. తప్పకుండా అమలు: తరుగు రాష్ట్రాలకు ఆంధ్ర మిగులు ధాన్యం సప్లయి చేయాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) తిరుపతి, నవంబరు 10 :

ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ ఉదయం ఇక్కడ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్త్రీల కళాశాల హాస్టల్‌కు శంకుస్థాపన. పద్మావతీ స్త్రీల కళాశాల హాస్టల్‌కు ప్రారంభోత్సవం జరిపినప్పుడు, దేశంలో యిప్పుడు తీవ్రరూపం ధరించిన ఆహారసమస్యనుగూర్చి ప్రస్తావించి, ఇటీవల అమలుజరుపబడిన ఆర్డినెన్సును 'తు' 'చ' తప్పకుండా అమలుజరుపుతామనీ, టోకువర్తకులు, చిల్లర వర్తకులు ప్రభుత్వంతో సహకరించని పక్షంలో గట్టిచర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.

ఆహారసమస్యను జాతీయస్థాయిలో పరిష్కరించవలసి ఉందన్నారు.

ఆంధ్రదేశ్ లోని అమోఘమైన సాధన సంపత్తిని వినిమయంలోకి తెచ్చి, అభివృద్ధిపరచే పక్షంలో యీ రాష్ట్రం, జర్మనీలోని ప్రముఖ పారిశ్రామిక ప్రాంతమైన 'రూర్,' జపాన్‌లతో సరితూగగలదని ప్రధాన మంత్రి చెప్పారు.

తిరుపతి దేవస్థానపు పరిపాలనా వ్యవస్థను శ్లాఘిస్తూ, దేశంలోని దేవాలయాలన్నీ దీనిని ఆదర్శప్రాయంగా తీసుకోవాలని సలహాయిచ్చారు.

వచ్చిన శెంగాల్ వాయుకూడు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ అతుల్యఘోష్, వరకు అధ్యక్షతవహించారు. ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ బ్రహ్మానంద రెడ్డి, ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి, ఆయనవెంట వచ్చిన యితర నాయకులకు స్వాగతంచెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి తమ ప్రసంగంలో యింకా యీ విధంగా చెప్పారు. "ఆంధ్రప్రదేశ్‌ను దర్శించ గలిగినందుకు చాలా ఆనందంగా ఉంది. జిల్లా పరిషత్తు, పురపాలక సంఘము, జిల్లా కాంగ్రెస్ సంఘాలు స్వాగతపత్రాలు సమర్పించినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాను. తిరుపతి సందర్శించందే ఆంధ్రప్రదేశ్ పర్యటన పూర్తికాదు. కొండమీదికి వెళ్లి ఏడుకొండల స్వామి దర్శనం చేసుకుంటాను. తిరుపతి అఖిలభారత ప్రశస్తి గల పుణ్యక్షేత్రం. చాలా విశేషమైన యాత్రాస్థలం. దేశంలోని అన్ని ప్రాంతాలవారు శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తారు. ఈ దేవస్థానం ద్రవ్యం, అఖిలభారత స్థాయిలో ఎన్నో సత్కార్యాలకు వినియోగింపబడుతున్నది. ఇందుకు అనుగుణమైన వ్యవస్థగూడా అమరి ఉంది. అన్నిదేవాలయాలు, యీ విధమైన వ్యవస్థను వ్యవస్థీకరిస్తే బాగుంటుంది. ఈ హాస్టల్‌కు తిరుపతి దేవస్థానం ధనసహాయం చేయటం సమంజసంగా ఉంది. తిరుపతి దేవస్థానం పరిపాలన ఆదర్శప్రాయంగా ఉంది."

తరువాత ఆహార సమస్యను ప్రస్తావించి, శాస్త్రి యీ విధంగా చెప్పారు." ఆంధ్ర మిగులురాష్ట్రంనుంచి మిగులు ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించటానికి రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ బలరామిరెడ్డి అంత సముఖంగా ఉన్నట్లు కనిపించదు. రైతులకు ఎక్కువధర రాబట్టటంకోసం ఆయన అలాంటి అభిప్రాయంతో ఉన్నట్లు తోస్తుంది. మంచిదే కాని దేశానికి అన్నం పెట్టేబాధ్యత రైతుమీద ఉంది. ధరలు గూడా అవసరమే. ఈ దృష్టితోనే ఆహార ధాన్యాలకు ధరలు నిర్ణయించటం జరిగింది.

ఘన స్వాగతం

ప్రధాని శ్రీ శాస్త్రి నేటి ఉదయం ఇక్కడకు రాగానే ఆయనకు ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు. శ్రీ శాస్త్రి తిరుపతిని సందర్శించటం ఇదే మొదటిసారి.

ప్రధాని ప్రయాణంచేసిన స్పెషల్ ట్రెయిన్ సరిగా ఉదయం 7 గంటలకు రేణిగుంట చేరుకొన్నది. మద్రాసు, మైసూరు, ఆంధ్ర ముఖ్యమంత్రులు ముందుగాదిగి ప్రధానిని ఆహ్వానించారు. ప్రధానిని ఆహ్వానించటానికి వచ్చినవారిలో పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ గురువారెడ్డి, శ్రీ ఆర్. నాదమునిరెడ్డి ప్రభృతులు వున్నారు.

ఆల్పాహారానంతరం ప్రధాని తిరుపతికారులో బయల్దేరారు. రేణిగుంటనుండి తిరుపతివరకుకల అయిదుమైళ్ల పొడవునా స్వాగత తోరణాలు, పతాకాలు మున్నగువాటితో అలంకరించబడి ఉన్నది.

పి. టి. ఐ. విలేఖరి యిలా వ్రాస్తున్నారు: ప్రధాని దిగువ తిరుపతికి ఉదయం 8½ గంటలకు చేరుకొన్నారు. ప్రధానికి జనసందోహం కాగితపుజెండాలను పూపుతూ, ఆదరపూర్వకమైన స్వాగతం యిచ్చారు.

రేణిగుంటనుండి తిరుపతివెళ్లే త్రోవ వెంబడి ప్రజలు నిలబడ్డారు. ప్రధానిని చూడగానే వారు జయజయధ్వానాలు చేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ శ్రీ శాస్త్రితోపాటు బయల్దేరారు. కాని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ పరిస్థితి విషమంగా ఉన్నదన్నవార్త వినటంతోనే ఆయన తెనాలిలో తమ ప్రయాణాన్ని రద్దు చేసుకొన్నారు.

రాజగోపాలన్ పరిస్థితి

విషమం: ఆరోగ్యంపై ప్రధానిచే వాకబు

తిరుపతి, నవంబరు 10: కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ పరిస్థితి విషమంగావుంది. నిన్న శ్వాసనకు హఠాత్తుగా జబ్బు చేయడంచేత గుంటూరు ఆస్పత్రిలో చేర్చారు ఆయన ఆరోగ్యాన్ని గురించి ప్రధాన మంత్రి ఎప్పటికి అప్పుడు తెలుసుకుంటున్నారు.

ఇవ్వాళ్ల మధ్యాహ్నం 10 గంటలకు ఇక్కడకు అందిన వార్తనుబట్టి శ్రీ రాజగోపాలన్ పరిస్థితిలో ఎటువంటి అభివృద్ధి లేదని తెలిసింది.

శ్రీ రాజగోపాలన్ చిన్నప్రేవుల పైభాగంలో రణాలువుండి అవి నిన్న నెత్తురు చిమ్మడం ప్రారంభించాయి. ఆ వెంటనే ఆయన్ను గుంటూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. రక్తంకూడా ఎక్కించారు.

గుంటూరునుంచి వచ్చిన వార్తలవలన కూడా ఆయన పరిస్థితిలో ఎటువంటి మార్పు గానిలేదని తెలుస్తున్నది. పరిస్థితి విషమంగా వుంది. మార్పులేదు.

ఆయన ప్రక్కన ఇప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ, శ్రీయుతులు ఢేబర్, మొరార్జీదేశాయ్‌లు ఉన్నారు.

శ్రీ రాజగోపాలన్ భార్య ఢిల్లీలోవున్నారు. ఆమెకు ఈ వార్త అందజేయబడింది. ఆమె గుంటూరుకు వస్తున్నారు.

శ్రీ రాజగోపాలన్ పరిస్థితినిగురించి దేశంనలుమూలలనుంచి వాకబుచేస్తూ వర్తమానాలు వస్తున్నాయి.

నిన్న శ్రీ రాజగోపాలన్ ముందు తనకు కడుపులో నొప్పిగా వున్నదన్నారు. ఆ వెంటనే ఆయన్ను ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్లు ఆలస్యాత్ శ్రీ రాజగోపాలన్ చిన్నప్రేవులలో రణాలతో బాధపడుతున్నట్లు తేల్చారు.



గత మూడేళ్లలో మొట్టమొదటిసారిగా చైనా-సోవియట్ ఉన్నతస్థాయి చర్చలలో పాల్గొనేందుకు ఈ 5వ తేదీన మాస్కోవెళ్లిన చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లైతో, సోవియట్ ప్రధాని శ్రీ ఎలెక్సి కోసిగిన్ కరచాలనంచేస్తూ, స్వాగతం చెబుతున్నదృశ్యం. (యు.పి.ఐ.)

విమానాలలో బియ్యం సప్లయి: కేంద్రానికి కేరళ విజ్ఞప్తి

ట్రివేండ్రం, నవంబర్ 9: కేరళ రాష్ట్రంలో అనేకచోట్ల బియ్యంకొరకు విద్యార్థులు పెద్ద పెట్టున ప్రదర్శనలు జరుపుతుండగా కేరళ ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని బియ్యం కోటాలను విమానాలలో తరలించవలసిందని అభ్యర్థించింది.

ట్రివేండ్రంలోను, క్విలన్ జిల్లాలోను రోజల్లా విద్యార్థులు పెద్దపెట్టున ప్రదర్శనలు జరిపారు. క్విలన్‌లో విద్యార్థులు రాళ్ళు రువ్వుతుండగా వారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఆ రెండు జిల్లాలలోను ప్రాథమిక పాఠశాలలు, వృత్తికళాశాలలు తప్ప తక్కిన విద్యాసంస్థలన్నింటిని రేపటినుంచి వారంరోజులు మూసివేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. నేటి మధ్యాహ్నం క్విలన్‌లో రిజిస్ట్రేషన్ స్టేషన్‌వద్ద జిల్లాకలక్టర్, పోలీసు సూపరింటెండెంట్, ఇతర అధికారులు జీపులో వెడుతుండగా ఒక గుంపురాళ్ళురువ్వింది. గుంపులో ఎక్కువమంది విద్యార్థులున్నారు. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు 22 బస్పవాయు గోళాలు ప్రేల్చారు.

కేర్య గవర్నర్ శ్రీ వి. వి. గిరి భారత ప్రధానికి కేంద్ర ఆహారమంత్రికి, సమస్యకు సంబంధించిన ఇతర మంత్రులకు తీవ్రపరిస్థితిని తెలియజేస్తున్నారు. నిల్వవంత కోటా సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, శాంతం వహించవలసిందని ప్రజానీకానికి శ్రీ గిరి విజ్ఞప్తిచేశారు.

కొట్టాయమ్, ఎర్నాకులం, ట్రిచూర్, అల్లెప్పీ జిల్లాలలోకూడా విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

విద్యార్థులు తరగతులనుంచి బైటకువచ్చి "బియ్యం ఇవ్వండి", "బియ్యం ఇవ్వండి" అనే నినాదాలు చేశారు.

క్విలన్‌లో ఫతిమా మాతా నేషనల్ కాలేజి వద్ద ఇతరసంస్థల విద్యార్థులు చేరి ప్రదర్శనలు జరిపారు ఆ కాలేజి విద్యార్థులను కూడా ప్రదర్శనలలో పాల్గొనవలసిందని కోరారు. కాలేజి అధికారులు తమ విద్యార్థులకు సెలవు యివ్వబోమని చెప్పేవరికి విద్యార్థులు కళాశాలలోకి చొచ్చుకొనివచ్చి రాళ్ళు రువ్వారు. వస్తు సామాగ్రి ధ్వంసం కావడమటుంచి పలుగురు విద్యార్థులు, ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఐదుగురు పోలీసులు క్షతగాత్రులైనారు. కాలేజీలో వున్న రెండుపాకలను తగులబెట్టారు. ఆరు మోటార్లు కూడా రాళ్ళు రువ్వులవల్ల నష్టపడినవి.

కొందరు విద్యార్థులు మోగ్కొటు ప్రాంతాలకువెళ్ళి కొందరు వర్తకుల గిడ్డంగులలో ప్రవేశించి బియ్యం, చక్కెర బస్తాలను లాగివేసినట్లు అధికారవర్గాలు తెలియజేసినవి. క్విలన్‌లో మధ్యాహ్నంనుంచి బస్సుల రాకపోకలు నిలిచిపోయినవి.

క్విలన్‌లోనే ఇంకోచోట స్కూలు విద్యార్థులు ఒక ప్రముఖ కాంగ్రెసు నాయకుని యింటిముందు మూడు గంటలసేపు చైళాయించారు. కాంగ్రెస్ నాయకునియింట్లో కొన్ని బస్తాల బియ్యం వున్నట్లు తెలియచ్చిందనీ, ఇమ్మని సోదాచెయ్యాలని కోరారు. పోలీసులుగా వారిపై రాళ్ళు రువ్వారు. పోలీసులు వారిని చెదరగొట్టారు. ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు గాయపడ్డారు. పోలీసులు లాఠీచార్జి చేసినందువల్ల ఇద్దరు ముగ్గురు గాయపడ్డట్టు విద్యార్థులు చెబుతున్నారు.

ట్రివేండ్రంలో దాదాపు వెయ్యిమంది విద్యార్థులు సచివాలయం ప్రధాని ద్వారంవద్ద మూడు గంటలసేపు ప్రదర్శనలు జరిపారు. వారిలో అధికులు కళాశాలలకు చెందినవారు. వారి ప్రదర్శనలవల్ల సచివాలయంవద్ద రాకపోకలు స్తంభించిపోయినవి.

సచివాలయం ఉద్యోగులు తెచ్చుకొంటున్న టిఫిన్‌క్యారియర్‌లను కొందరు విద్యార్థులు లాగుకొని బొక్కేశారు. మరికొందరు విద్యార్థులు సచివాలయం టిఫిన్‌శాలలో ప్రవేశించి టిఫిన్‌క్యారియర్‌లోని పదార్థాలను భక్షించారు.

ఇలావుండగా కొందరు విద్యార్థులు గవర్నర్ సంపోదారు. శ్రీ ఆర్. ప్రసాద్‌నుకలుసుకొని తమ కాలేజీ హాస్టల్స్‌లో ఆహారం సప్లయికావడంలేదని ఫిర్యాదుచేశారు.

ట్రివాండ్రంలోని పెద్దబజారు భాతిబజారులో లూటీ చెయ్యడానికి ప్రయత్నించిన వెయ్యిమందిని పోలీసులు లాఠీ ప్రయోగంతో చెదరగొట్టారు. లూటీలు జరిగినట్లుకొందరు వర్తకులు ఫిర్యాదుచేశారు. ఇంకొకచోట ధాన్యం లారీని లూటీచేశారు. కొన్నిచోట్ల బస్సులను గుంపులు కదలనివ్వలేదు.

అలెప్పీ జిల్లాలోని పురాకాడ్‌లోను, కొట్టాయమ్‌లోను, ఎర్నాకులంజిల్లాలో పలుచోట్ల ట్రిచూర్‌లోను విద్యార్థులు ప్రదర్శనలు జరిపినట్లు వార్తలు అందినవి.

కల్లిపాలంలో ధాన్యం లారీని లూటీ చేసినందుకు పోలీసులు 16 మందిని అరెస్టు చేశారు.

క్విలన్ కలక్టరేట్‌ముందు విద్యార్థులు, స్త్రీలు, జీడిపప్పు ఫ్యాక్టరీల కార్మికులు ప్రదర్శనలు జరిపారు. కిమ్యూనిస్టుల ఆధ్వర్యంలో కూడా ప్రదర్శనలు జరిగినవి. వర్తకులు మూడు డబ్బాలలో బియ్యందాచగా విద్యార్థులు తెచ్చి అధికారులకు చెప్పారు.

పెక్కు జిల్లాలలో చౌకడిపోలద్వారాబియ్యం సప్లయి జరుగుతున్నదనీ, ట్రివేండ్రం, క్విలన్ జిల్లాలలోమాత్రం కేంద్ర గిడ్డంగులలో ఆశించినంతగా నిల్వలు లేకపోవడంవల్ల కొంత యిబ్బందిగానే వున్నదనీ గవర్నర్ సంపోదారు ట్రివేండ్రంలో తెలియజేశారు.

కేరళకు వెంటనే ఆంధ్రనుంచి బియ్యం

తిరుమల, నవంబర్ 10: కేరళలో ఏర్పడిన క్లిష్ట ఆహార పరిస్థితిని ఎదుర్కొనడానికై అచ్చటికి వెంటనే బియ్యం తరలించడానికి ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఉత్తరువులు జారీచేశారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి కేరళకు 50 వ్యాగనుల బియ్యంతో మొట్టమొదటి ప్రత్యేకపు రైలు దాదాపు వెంటనే బయలుదేరనున్నది మరికొన్ని ప్రత్యేకపు రైలులో కూడా బియ్యం కేరళకు తరలించబడనున్నది.

రాష్ట్రమునకు వెంటనే బియ్యం తరలించవలసిందని కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నుంచి గతరాత్రి ప్రధానికి అర్జెంటు అభ్యర్థన అందినది.

శ్రీ శాస్త్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ బలరామరెడ్డిగారలతో చర్చలు జరిపారు. ప్రధాని పూనికపై కేరళకు వెంటనే బియ్యం సప్లయి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది. కేరళకు ఆహారధాన్యాల తరలింపుకు అత్యధిక ప్రాధాన్య మివ్వవలసిదిగా రైల్వేశాఖను ప్రధాని కోరినారుకూడా.

ఒరిస్సా, మధ్యప్రదేశ్, పంజాబ్‌వంటి రాష్ట్రాలనుంచికూడా కేరళకుధాన్యం, బియ్యం తరలించబడుతున్నవి.



నెల్లూనగర్ (గుంటూరు)లో అన్నాత్రనమస్యపై ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

వ్యవసాయ విద్యాభివృద్ధికి రు. 40 కోట్లు

నాల్గవ ప్రణాళికలో అంచనా: కళాశాల విస్తరణకు సంకల్పం

న్యూఢిల్లీ, నవంబర్ 10 :

నాల్గవ ప్రణాళిక కాలంలో వ్యవసాయ విద్యావ్యాప్తికిగాను రు. 40 కోట్ల రూపాయలు కేటాయింపబడనున్నట్లు తెలియవస్తున్నది. ఈ మొత్తాన్ని వ్యవసాయ విద్యా వ్యాప్తికి, పశుపోషణ విద్యా వ్యాప్తికి వ్యయపెట్టాలని కేంద్ర వ్యవసాయశాఖ ఆలోచిస్తున్నది.

నాలుగవ ప్రణాళిక కాలంలో 31700 మంది వ్యవసాయ విద్యలో పట్టభద్రులైనవారు అవసరం అవుతారు. ఇప్పుడువున్న విద్యా సౌకర్యాలనుబట్టి అంచనావేస్తే, 25,000 మంది కన్నా ఎక్కువమంది పట్టభద్రులు తయారుకారు. ఇట్లా 7 వేలమంది దాకా కొరత అవుతున్నారు.

అయితే ఈ అవసరాలను తీర్చుకోడానికి కొత్త వ్యవసాయ కళాశాలలను పెట్టడం ఇప్పుడు ఆలోచనలో వున్నట్లు కన్పించడం లేదు. ప్రస్తుతంవున్న కళాశాలనే విస్తరించి, భూసారసంరక్షణ, విస్తరణ మొదలైన కొన్ని కొత్త కోర్సులను నెలకొల్పి, పనిజరిపించుకోవాలన్న పద్ధతిలో ఆలోచనలు జరుగుతున్నాయి.

అయితే ఇప్పుడు ఈ ఆలోచనలు ఇట్లా వున్నట్లు కన్పిస్తున్నా, కొత్త వ్యవసాయ విద్యాసంస్థలనునెలకొల్పరని ఎవ్వటాలేదు. దీనికి గాక, ప్రస్తుతం పనిచేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయాలను సమగ్రంగా విస్తరిస్తారు. ఆ తర్వాత కొత్త విశ్వవిద్యాలయాలను ప్రారంభంచేయడం విషయమై ఆలోచిస్తారు.

(నాఫెన్)

బెంగాల్
లాంపు ఎక్కువ కాంతివంతమైనది
ఎక్కువ కాలం మన్నుతుంది
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
జి. ఎ. పరశురాం అండ్ కంపెనీ,
తిలక్ రోడ్డు, హైదరాబాద్ (ఆం. ప్ర.)
తూర్పు మరియు పశ్చిమ గోదావరి, కృష్ణా & గుంటూరుజిల్లాలకు చీఫ్ స్టాకిస్టులు:
మెసర్స్. స్టాండర్డు ఎలెక్ట్రికల్ కో, పార్కురోడ్డు, విజయవాడ.
—CHARI

పనామా
సంతృప్తిని పొందుదురు
ఇష్టపడి కొనుగోలుదారు
Panama
20
CIGARETTES
Specially blended for a cool and pleasant smoke from selected Virginia Tobacco leaves.
GTC GOLDEN TOBACCO COMPANY PRIVATE LTD.
▶ మేలైన వర్జీనియా పొగాకులు
▶ సరియైన పాళ్ళలో సమ్మేళనము
▶ సంపూర్ణ తాజాతో
ప్రత్యేకతతో చేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 632 71 Greens' Advtg.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రకటన

కర్నూలుజిల్లా అటవీవిభాగము (ఆం. ప్ర) నందు 65-67 సంవత్సరములలో "తూకి ఆకుల"ను కోసి తీసుకొని వెళ్ళు హక్కును కర్నూలు జిల్లా అటవీ శాఖాధికారి చే 23-11-64 మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా అటవీశాఖ కార్యాలయము, B/E9B. కాంప్- కర్నూలునందు బహిరంగవేలమున అమ్మబడును. ఇందు పాల్గొనదలచిన వేలము దారులందరు పై తెలిపిన తేది, కాలమునకు సరిగా పై తెలిపిన స్థలమునకు హాజరుకాగోరబడుచున్నారు. ఇతర వివరములకు కర్నూలు జిల్లా అటవీశాఖాధికారిని సంప్రదించండి.

సం॥ అహమ్మద్ అబ్దుల్ అజీజ్,
జిల్లా అటవీ శాఖాధికారి, కర్నూలు.

నెహ్రూ స్మారక ప్రదర్శన

న్యూఢిల్లీ, నవంబర్ 8: స్వర్గీయ ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా ఈ నెల 14 వ తేదీన తీన్‌మూర్తి భవనములో "నెహ్రూ స్మారక ప్రదర్శన"కు రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరుపుతారు.

నెహ్రూ ఫోటోలు, లేఖల ప్రదర్శనకూడా ఏర్పాటు చేయబడుతుంది. ఈ ప్రదర్శనను ఒక నెలపాటు వుంచుతారు.

విద్యావిషయములు

హోమియోపతి పోస్టుద్వారా చదివి, ఎం.డి.హెచ్. డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కూడ ఏర్పాటుచేయబడినది. వ్రాయండి: HIND HOMOEOPATHIC COLLEGE, (A.M.) SONEPAT. (PB.).

ప్రాజెక్టు డిపార్టుమెంటు - ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు నెం. 8/64-65

1. ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ కాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే హిల్ కాలనీ, విజయపురి నార్తు వారి ఆఫీసునందు తే 11-12-64 ది సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును.

వరుస నెం.	పనిపేరు	యర్నెస్టుమని డిపాజిట్	కాలపరిమితి
1.	నాగార్జున సాగర్ కుడికాలువ Ch. 450నుండి0/7+1700 వరకు కాలువలోను ప్రక్కల లైనింగు చేయుట	రు. 24,125	12 మాసములు
2.	నాగార్జున సాగర్ కుడికాలువ Ch. 0/7+1700 నుండి Ch. 11746 వరకు కాలువలోను ప్రక్కల లైనింగు చేయుట	26,100	12 మాసములు
3.	నాగార్జున సాగర్ కుడికాలువ పై 34.2.330 వద్ద 'యస్‌కేపు' కాలువ త్రవ్వి దానిమీద 'ఏ' క్లాసు రోడ్డు బ్రిడ్జి రెగ్యులేటరు కట్టి కట్టలువేసి రోడ్డు వేయుట	10,810	12 మాసములు

2. చేసిన పని విలువనుండి 7½% తదుపరి సెక్యూరిటి డిపాజిటుగా బిల్లులనుండి పట్టుకొనబడును.
3. ఒక్కొక్క పనికి టెండరుఫారముల ఖరీదు సేల్సు టాక్సుతోసహా రు. 10-20 (పది రూపాయల ఇరువది నయాపైసలు మాత్రం)
4. టెండరు ఫారముల దరఖాస్తు తే 30-11-64 లోపుగా పంపవలయును.
5. టెండరు ఫారములు తేది 1-12-64 తరువాత యివ్వబడును.
6. కంట్రాక్టు ఫారము — లంప్ సమ్
7. టెండరు ఫారముల ఖరీదు సే ఆండ్ అకౌంట్సు ఆఫీసరు, విజయపురి నార్తు వారిపేర ఇండియా లేక హైదరాబాద్ స్టేట్ బ్యాంకీల బ్రాంచిలో చెల్లించి నదరు డ్రాఫ్టు టెండరు ఫారముల దరఖాస్తుతో పంపవలెను.

(సం) డి. సత్యనారాయణ,
సూపరింటెండింగు ఇంజనీరు, విజయపురి నార్తు.

ఆంధ్రప్రదేశ్, హైవేస్ డిపార్టుమెంటు

బిట్ టెండరు నోటీసు

సీలువేసిన లంప్‌సమ్ కంట్రాక్టువద్దతి టెండర్లు 'ఏ' క్లాసుకంట్రాక్టర్ల వద్దనుండి లూ దిగువ కనబరచిన పనికిగాను కడప హైవేస్ సూపరింటెండింగు యింజనీయరు గారిచే 2-12-64 తేది సాయంకాలము నాలుగు గంటలవరకు తీసికొనబడును. టెండర్లు అదేరోజు సాయంకాలము 4-30 గంటలకు తెరువబడును.

2. టెండరుఫారములు వగైరాలు ఆఫీసు పనిచేయు కాలములో తేది 28-11-64 నుండి 1-12-64 వరకు అమ్మకపు పన్నుతోసహా టెండరు ఫారముయొక్క దిగువ నుదహరించిన ఖరీదు మొత్తమును (ఆఫరు కాలములో చూపిన) హైవేస్ డివిజనలు ఇంజనీయరుగారి వద్దకు "III అదర్ రెమిటెన్సు" (III Other remittance) క్రింద చలాను కట్టి నదరు చలాను జతపరచిన అప్లికేషను మూపరింటెండింగు ఇంజనీయరుగారి ఆఫీసుకు పంపి టెండరు ఫారమును పొందవచ్చును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

3. ధరావత్తుసొమ్ము దిగువ కనుపరచిన పనులకుగాను ఆయా హైవేస్ డివిజనల్ యింజనీరుగారి వద్దకు రెవెన్యూ డిపాజిట్టు క్రింద కట్టి నదరు చలాను టెండరు ఫారములకు జతపరిచి పంపవలెను.

వరుస నెం.	పని చేయు వివరము	టెండరు ఫారము ఖరీదు	ప్రథమ ధరావత్తు సొమ్ము	కంట్రాక్టు కాల పరిమితి	డివిజను పేరు
1.	చంద్రగిరి-ఫీడరు రోడ్డులో స్వర్ణముఖి నదిమీద కాజువే కట్టుట.	రు. 15-30	రు. 2,770/-	12 మాసములు	చిత్తూరు
కడప సర్కిల్, కడప.			(సం) పి. నారాయణన్, సూపరింటెండింగు యింజనీయరు, హైవేస్.		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - వేలము నోటీసు

క్రింద తెలిపిన 18 నెంబర్ల వెహికల్స్ మరియు బాయిలర్లను పి.డబ్ల్యు.డి సెంట్రల్ స్టోర్స్, కైరతాబాదు, హైదరాబాదువద్ద 20 నవంబరు 1964 తేది ఉదయం 10 గంటలకు వేలము వేయబడును.

అన్ని పనిచేయు రోజులలోను సెంట్రల్ స్టోర్స్‌నందు వేలమునకు సంబంధించిన బండ్లను పరీక్షించుకోవచ్చును. వేలముయొక్క పూర్తి వివరములు, సూపరింటెండెంట్, పి.డబ్ల్యు.డి. సెంట్రల్ స్టోర్స్, కైరతాబాదు, హైదరాబాదు-4 వారినుండి పొందవచ్చును.

1.	విల్లిస్ జీప్	(పెట్రోల్) డిస్‌పోసల్ మోడల్
2.	—డిటో—	,, —డిటో—
3.	10 టన్‌మాక్‌ట్రక్	(డీసల్) —డిటో—
4.	—డిటో—	,, —డిటో—
5.	—డిటో—	,, —డిటో—
6.	15 cwt చవర్లెట్ ట్రక్	(పెట్రోలు) —డిటో—
7.	డాడ్జి లారీ	,, సివిలియన్ మోడల్
8.	—డిటో—	,, డిస్‌పోసల్ మోడల్
9.	చెవర్లెట్ లారీ	,, —డిటో—
10.	మాడ్ కమర్షియల్ లారీ	,, సివిలియన్ మోడల్
11.	గ్రూవ్ ట్రయిలర్ లారీ	,, —డిటో—
12.	ఫోర్డు లారీ	,, —డిటో—
13.	డాడ్జి డీసెల్ ట్రక్	(డీసెల్) —డిటో—
14.	చవర్లెట్ బస్	(పెట్రోలు) డిస్‌పోసల్ మోడల్
15.	ఫోర్డు లారీ	,, సివిలియన్ మోడల్
16.	లఫెట్టీ వాన్ ఇంజన్	,, —డిటో—
17.	చెవర్లెట్‌వాన్	,, —డిటో—
18.	—డిటో—	,, —డిటో—
19.	స్టీమ్ రోడ్‌రోలర్ బాయిలర్	9 నంబర్లు —
20.	పోర్టబుల్ బాయిలర్లు	4 నంబర్లు

నిబంధనలు:

1. వస్తువులను వేలము పాటలో పెట్టు మొత్తములకు వెచ్చిన వ్యక్తి లాభము చెల్లింపనిమీదట అప్పగించబడును.
2. వేలము ముగిసిన వెంటనే వేలములో వెచ్చిన వ్యక్తి పాట మొత్తమును వెంటనే డిపాజిటు చేయవలయును.
3. బండ్లను అదేరోజు తమ వెంట తీసుకొని వెళ్ళవలయును. లేకున్న డిపార్టుమెంటు వారు వాటి రక్షణ విషయమున బాధ్యులు కారు.
4. పూర్తి వేలమునకాని లేక కొంతగాని ఎట్టి కారణములు తెలుపకయే నిలుపుచేయుటకు చీఫ్ ఇంజనీరు లేక సూపరింటెండింగ్ ఇంజనీరు, మెకానికల్ & వర్క్‌షాప్స్ సర్కిల్, హైదరాబాదువారు అధికారము కలిగియున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. మెకానికల్ & వర్క్‌షాప్స్ సర్కిల్, హైదరాబాదువారి నిర్ణయము ఆఖరు నిర్ణయము. వేలములో పాల్గొనువారందరు అందుకు లోబడియుండవలెను.

సూపరింటెండింగ్ ఇంజనీరు (పి.డబ్ల్యు.డి.)
మెకానికల్ & వర్క్‌షాప్స్ సర్కిల్, హైదరాబాద్.



నవంబరు 1-న ఆంధ్ర పదేశ్ అవతరణదినోత్సవసభలో (హైదరాబాద్) ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగించారు. శ్రీ మామిడిపూడి ఆనందం అధ్యక్షత వహించారు.



శ్రీ కే. సి. రెడ్డి
మధ్యప్రదేశ్‌కు కొత్త గవర్నర్‌గా నియమితులైనారు.

డా॥ చెరియన్
బొంబాయికి కొత్త గవర్నరుగా నియమితులైనారు.

భారత్‌పై యుగోస్లావియా గెలుపు

చతురంగ పోటీలలో

ఇల్ అవీవ్, నవంబరు 9: నిన్నటికిక్కడ చెస్ ఒలింపియాడ్‌లో యుగోస్లావియా భారత్‌ను ఆరవరవుండులో 4-0 మ్యాచీలతో ఓడించింది.

రష్యా, యుగోస్లావియా, హంగరీ, హాలెండు, అమెరికా, చెకోస్లావాకియా, రుమేనియన్‌లు పైనలు చేరుకొనడం ఖాయమని చెప్పవచ్చు. బహుశా స్పెయిన్, బల్గేరియా, పశ్చిమ జర్మనీ, పోలెండులుకూడా వారిని చేరవచ్చు.

ఒంగోలు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఒంగోలు మునిసిపల్ పబ్లిక్ హెల్త్, మరియు యితర సిబ్బందికి, లూ క్రింద కనుపరచిన, కొటిన దుస్తులు, యితరములు సప్లయి చేయుటకుగాను, సీలువేసిన టెండర్లు తే 19-11-64 సాయంత్రము 4 గంటల వరకు శ్రీ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. పైము తర్వాత వచ్చిన టెండర్లు తీసికొనబడవు. టెండర్లు ఆ రోజునే సాయంత్రము 4-30 గంటలకు తెరువబడును. ప్రతి టెండరుతో, కాంపిల్సు దాఖలుచేయవలెను. ప్రతి టెండరుదారుడు లూ క్రింద కనుపరచిన అయిటమువారీగా మొత్తములు ధరావత్తు, డబ్బు రూపేణగా తే 18-11-64 దిన కాని, మరి నదరు తేదిలోపల కాని మునిసిపల్ ఆఫీసులో జమకట్టి నదరు రశీదు టెండరుతోపాటు జతపరచి, టెండర్లు దాఖలు చేసుకొనవలెను.

టెండరు షరతులు, మరియు యితర విషయములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

	ధరావత్తు
(1) బిన్ని కాక్రిడిల్లు ట్రవుజర్లు, నిక్కర్లు, ,, ,, ,, మేటి స్కాట్ అర్ధ చొక్కాలు, ,, ,, ,, అర్ధచొక్కాలు, ,, ,, ,, బుష్ కోట్లు (నిండువేతులు)	రు. 150/-
(2) రంగు చేవేత 40 నంబరు చీరెలు మరియు 60నెంబరు రంగు రవికె గుడ్డలు	50/-
(3) చెప్పుల జోళ్లు	50/-

(సం) యస్. శ్రీనివాసరెడ్డి,
కమీషనరు & స్పెషల్ ఆఫీసరు-యిన్‌ఛార్జి,
ఒంగోలు, గుంటూరుజిల్లా.

క్రీడారంగం

మైసూర్‌పై హైద్రాబాద్ క్రికెట్ జట్టు మెరుపు విజయం

బెంగుళూరు, నవంబరు 9: దక్షిణ మండలం రంజీ ట్రాఫీ పోటీలో హైదరాబాద్ అత్యాశ్చర్యకరపరిస్థితిలో మైసూరును నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది.

ఆట చివరిరోజున-మూడవ రోజు-ఇంకో ఐదు నిమిషాలకు పోటీ పూర్తికాలం ముగియనున్నదనగా హైదరాబాద్ విజయం చేబట్టింది.

నేడు మైసూర్ రెండవ ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లకు 108 పరుగులు గావించిన మీదట కెప్టెన్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం ధీరోదాత్తంగా అంటటితో ఇన్నింగ్స్ ముగించినట్టు ప్రకటించారు.

అప్పటికి ఆట వ్యవధి దాదాపు రెండు గంటలు వుంది. విజయం సాధించాలీ అంటే హైదరాబాద్ ఆ 120 నిమిషాలలో 100 పరుగులు చెయ్యవలసి వుంటుంది. ఆట చివరి దశలో హైదరాబాద్ ఆటగాడు మహేంద్ర కుమార్ అబ్బాస్‌అలీ సహకారంతో నవాలును ఎదుర్కొని విజయం సాధించారు.

ఈ విషయంతో హైదరాబాద్‌కు ఎనిమిది పాయింట్లు లభించినవి. రెండు మ్యాచీలనుంచి మొత్తం 13 పాయింట్లు వచ్చినవి. మద్రాసుపై ఇన్నింగ్స్ ఆధిక్యంవల్ల వచ్చిన ఐదు పాయింట్లు అందులో చేరివున్నవి. హైదరాబాద్, మద్రాసులు యింకా చెరిరెండు మ్యాచీలలో పాల్గొనవలసి వున్నది.

స్కోరు సంగ్రహాన్వయరూపం:

మైసూర్: మొదటి ఇన్నింగ్స్-రెండు వికెట్లకు డిక్లేర్‌చెయ్యగా 60.

హైదరాబాద్: మొదటిఇన్నింగ్స్-రెండు వికెట్లకు డిక్లేర్‌చెయ్యగా 69.

మైసూర్: రెండవఇన్నింగ్స్-ఏడు వికెట్లకు డిక్లేర్‌చెయ్యగా 108.

హైదరాబాద్: రెండవఇన్నింగ్స్-ఆరు వికెట్లకు 102.

మూడు రికార్డుల అధిగమనం

గురుబాచన్ ప్రజ్ఞ

జలంధర్, నవంబర్ 9: నేడిక్కడ జరిగిన భారత్-జర్మనీ రెండవ ఎథ్లెటిక్ టెస్ట్ పోటీలో 16 ఈ వెంట్‌లలోను ఆరింటిని భారత్ గెలుచుకొన్నది.

భారత ప్రముఖుడు శ్రీ గురుబాచన్‌సింగ్ 110 మీటర్ల హర్డిల్స్‌ను 14 సెకండులలో పూర్తిచేసి భారత్, ఆసియా, కామన్ వెల్త్ ప్రమాణములను అధిగమించారు.

గురుదీప్‌సింగ్ (షట్‌పుట్) ఉదయ (త్రతాప్ పోల్‌వాల్ట్), పి. జెనర్జీ (లాంగ్ జంప్), లాబ్‌సింగ్ (హాప్, స్టెప్, జంప్) కూడా తమ తమ పోటీలలో ప్రథమస్థానము వహించినారు.

రష్యా విధానాలు మారిన సూచనలేదు

సి. పి. ఐ. జాతీయ మండలి భావం

తిరువేంద్రం, నవంబరు 8: భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాదపక్షం) జాతీయ మండలి, సోవియట్ యూనియన్ నాయకత్వంలో ఇటీవల వచ్చిన మార్పుల ప్రభావాన్ని గూర్చి చర్చించిన మీదట, శ్రీ కృష్ణ్‌చెవ్ రాజీనామా ఆదేశం ఇంతవరకూ అనుసరించిన విధానాలలో విపరీతమైన మార్పును సూచించలేదన్న నిర్ణయానికి వచ్చింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడు ఇక్కడ ఈ సంగతి పత్రికా విలేకరులకు తెల్పారు.

ఈ విషయమై పార్టీ జాతీయమండలి లాంఛనప్రాయంగా, ఏ తీర్మానం చెయ్యలేదనీ, అయినప్పటికీ రేపు ఒక ప్రకటన విడుదల కాగలదనీ శ్రీ డాంగే చెప్పారు.

సోవియట్ ప్రభుత్వం, పార్టీనాయకులు చేసిన ప్రకటనలనుబట్టి, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం రూపొందించిన విధానాలను ఇకమీదట కూడా వారు అనుసరించనున్నట్లు తమ పార్టీ జాతీయమండలి భావించిందనీ, శ్రీ కృష్ణ్‌చెవ్‌ను ఉద్యోగంలో పెట్టుకుని ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ వంధను దెబ్బతీయడానికి చైనా కమ్యూనిస్టుపార్టీ అనుసరించిన "తప్పుడు వంధాలను" ఆమోదిస్తున్నట్లు సోవియట్ నాయకుల ప్రకటనలు సూచించటం లేదనీ ఆయన వివరించారు.

సోవియట్ ప్రభుత్వం, భారత ప్రభుత్వానికి ఇచ్చిన హామీలుకూడా ఈ విషయాన్నే సూచిస్తున్నాయని శ్రీ డాంగే చెప్పారు.

దేశంలో ఆహారపరిస్థితినిగూర్చి ప్రస్తావించి, అక్రమనిల్వలు చేసేవారినీ, అక్రమ లాభాలు ఆర్జించేవారిని తక్షణం నివారించి శిక్షించేందుకు వీలుగా రాష్ట్రపతి ఆరినెన్స్ జారీచేయడాన్నిబట్టి, పరిస్థితిని చక్కదిద్దవచ్చు అన్న కోరిక ప్రభుత్వానికి కొంతవరకూ కలిగినట్లు కనిపిస్తోందనీ, అయితే అక్రమనిల్వలు చేసేవారిపై చర్యతీసుకుంటారా? అన్న విషయంలో సందేహం కలుగుతోందనీ శ్రీ డాంగే అన్నారు.

విజయవాడ రేడియో కేంద్రం

ఇందిరాగాంధీ సందర్శన

విజయవాడ, నవంబరు 9: కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖలమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు స్థానిక ఆకాశవాణి కేంద్రాన్ని సందర్శించారు.

ఆ తరువాత ఆమె హైదరాబాదు-మద్రాసు మెయిలులో మద్రాసుకు వెళ్లారు.

నెహ్రూ 75 వ జయంతి (ఈనెల 14) నాడు తంతి తపాలాశాఖ బారీచేస్తున్న 15 పైసల తపాలాబిళ్ళ.

మద్రాసు హార్బరులో నూతనంగా నిర్మించిన "జవహర్" డాక్ కు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ 6.వ తేదీన ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం. మద్రాసు గవర్నర్ శ్రీ జయచామరాజ వడియార్, కేంద్రప్రభుత్వ నౌకావిషయాల ఉపమంత్రి శ్రీ రాజ్‌బహదూర్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజులను పూడా చిత్రంలో చూడవచ్చు.

మదరాసు వార్తలు

కుటుంబపు కార్డులు: ఈ 11 పిమ్మట నిర్ణయం

మదరాసు, నవంబర్ 9: నగరంలో బియ్యపు సంపీణీకి కుటుంబపు కార్డులు ఎప్పుడు జారీచేసేది, ముఖ్యమంత్రి మదరాసుకు తిరిగి వచ్చినమీదట ఒక నిర్ణయం తీసుకోవటం జరుగుతుంది. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి వారివారంతో గుంటూరునుంచి తిరుపతికి వెళ్లి, ఈ 11వ యిక్కడికి తిరిగివస్తారు.

ప్రస్తుతం నగరంలో ఉన్న ఉప్పుడు బియ్యపు నిలువలు కొద్దిరోజుల్లో పూర్తి కాగానే, ఆంధ్ర ఉప్పుడుబియ్యం పంపిణీ చేయబడుతుంది. ఆంధ్ర బియ్యం మంచి నరుకుగా భావించబడుతున్నది.

నగరంలో కుటుంబపు కార్డులు పంపిణీ చేయటంలో యిప్పుడు కనిపిస్తున్న పెద్ద పెద్ద 'క్యూ'లు యిక ఉండవని మదరాసు ఆహారమంత్రి శ్రీ మన్నాడియార్ చెప్పారు.

ఈ వారంనుంచి మనిషికి యిచ్చే బియ్యం, రెండు లీటర్లనుంచి ఒక లీటరును తగ్గించి వందువల్ల, అన్నియకాణాలలోను గోధుమ అమ్మడానికి ఏర్పాట్లు జరిగాయి.

నగరంలో కలరావ్యాప్తి: 23 మంది మృతి

మదరాసు, నవంబరు 9: నగరంలో కలరా ప్రబలం అవుతున్నది. గత ఎనిమిదిరోజుల్లోను 430 కేసులను, అంటువ్యాధుల ఆస్పత్రిలో చేర్చగా 12 మంది మరణించారని అధికారులు తెలియజేశారు, ఇందులో 75 శాతం ఉత్తర మదరాసు ప్రాంతంకుంచి వచ్చినట్లు తెలుస్తున్నది.

సెప్టెంబర్ 15 మొదలు సుమారు 550 కేసులను అంటువ్యాధుల ఆస్పత్రిలో చేర్చగా 23 మంది మరణించారు.

సాయంతన తరగతులు: 4

మదరాసు, నవంబర్ 9: సాయం కళాశాలను ప్రారంభించాలనే పథకంపై విశ్వవిద్యాలయ సిండికేటు సమర్పించిన వేదిక, పి. యు: సి. కి 18 సంవత్సరాలు, డిగ్రీ తరగతులకు 20 సంవత్సరాలు కనీస వయస్సుగా నిర్దేశించింది.

ఈ వయోపరిమితులను సడలించటం జరగదని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా. ఎ. ఎల్. ముదలియార్ తెలియజేశారు.

ఈ వయోపరిమితులకు పి. యు. సి. కి 15 కు, డిగ్రీకి 18 కి తగ్గించాలని కొందరు సెనెట్ సభ్యులు కోరారు.

కొత్త సమాచార ఉద్యోగి

మదరాసు, నవంబరు 9: శ్రీ మార్జిత్ సింగ్‌సాహ్నే, శ్రీ వి. బి. ప్రసాద్, మదరాసు పత్రికా సమాచార కార్యాలయంలో డిప్యూటీ ప్రిన్సిపల్ ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసర్‌గా 'చార్జి' తీసుకున్నారు. శ్రీ ప్రసాద్, యింతకు ముందు, న్యూఢిల్లీలో ఆలిండియా రేడియో 'డిప్యూటీ డైరెక్టర్ ఆఫీసు న్యూస్' పనిచేస్తూ ఉన్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, నవంబరు 12

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం 7-30 నాదస్వరం 7-45 సంగీత శిక్ష 8-15 విజయవాడవలె.

మ. 11-45 (విజయవాడనుండి రిలే) 12-15 బి వలె 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు 1-30 చిత్రసీమ 2-00 సుగంధసంగీత్ 2-20 పన్నాలాల్ ఘోష్; వేణువు.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వలె 7-15 బి వలె 7-45 (మద్రాస్ నుండిరిలే) 8-45 వి. ఎస్. వట్వర్డన్ 10-00 వి. ఆర్. అధవాలే: ఖయాల్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 ఎ వలె 12-15 ఎస్ గోపాలరత్నం: యెంకి పాటలు 12-30 ఎ వలె 1-00 పి. పూర్ణచంద్రరావు 1-30 ఎ వలె 2-10 వయొలిన్ ద్వయం.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 క్రీడారంగ సమీక్ష 7-45 ఎ వలె 8-30 పి. పూర్ణచంద్రరావు 8-55 ఎ వలె 9-30 ఎ లెవ. 10-00 స్వాతి తిరుణాల్ కృతులు: టి. టి. సీత 10-30 ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తిరంజని 7-15 చతురంగము 7-30 సైనుబ్రహ్మణ్యం: వేణువు 8-15 ప్రాంజలి 8-30 ఎస్. వి. రమణమూర్తి.

మ. 11-30 వాద్య సంగీతం 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 (హైదరాబాదునుండిరిలే) 1-00 సైనుబ్రహ్మణ్యం: వేణువు 1-30 లలిత సంగీతం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 (మద్రాస్ నుండి రిలే) 10-00 సంగీత రూపకములనుండి పాటలు 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 7-00 తుది స్పాదల్‌గల్ 7-30 ఎస్. కల్యాణం: వయొలిన్ 8-00 మధురగీతం.

మ. 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మహిళామండలి 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 ఉన్నత పాఠశాలలకు.

సా. 5-30 తంగం గోపాల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-00 శైయిది విళక్కం 7-30 హాస్య ప్రసంగం (తమిళం) 7-40 పాడి పయగువోం 7-50 నాటక (తమిళం) 8-15 గీతమంజరి 9-00 తంగం గోపాల్ 9-30 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీటర్లు)

ఉ. 6-45 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె.

(211.3, 41.90 మీ.)

మ. 12-00 కార్మికుల కార్యక్రమము. 12-30 ఎ వలె 1-00 వి. పార్థసారథి 1-40 గీతమంజరి 2-00 మధుర గీతం 2-10 ఎ॥ శె.

(211.3, 60.98 మీ)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ॥ శె 6-20 వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-35 ఎస్. కల్యాణం: వయొలిన్ 7-15 వీణ, క్లారినెట్: 7-30 వి. పార్థసారథి 7-45 రాగం, తానం, పల్లవి: 8-30 ప్రోలు కోరిన పాటలు 9-00 అం. వా. 10-00 ఎ వలె 10-35 ప్రసారసమాప్తి.

పంజాబ్‌పై రైల్వేస్ గెలుపు

ఫుట్‌బాల్ సెమిఫైనలుకు రాక

గౌహతి, నవంబర్ 9: నేడిక్కడ నెహ్రూ స్టేడియంలో జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలో రైల్వేస్ పంజాబ్‌ను 3-0 గోలులతో ఓడించి సెమిఫైనల్ చేరుకొన్నది.

ఏ. మల్లిక్ రెండుగోలులు, ఆంటోని ఒక గోలు సాధించారు.

సెమిఫైనల్‌లో రైల్వేస్ నిరుటి విజేత శివ మహారాష్ట్రతో ఆడవలసి వున్నది.

ఎమెన్‌లో పోరు విరమణ

23 న రెఫరెండం గురించి చర్చలు

కైరో, నవంబర్ 8: ఎమెన్ ఇమాం-రిపబ్లికన్ల మధ్య పోరు నేటిమధ్యాహ్నం నుంచి ఆగిపోయింది. పర్వత ప్రాంతాలలో రెండేండ్లుగా సాగుతున్న ఈ పోరాటంలో 30 వేలమంది ఈజిప్షియన్లు, రెండు లక్షల ఎమెనీలు మరణించినట్లు ఇమాం సమాచార మంత్రి శ్రీ హసంబిన్‌హుసేన్ గతవారం 23 వ ఏడెన్‌లో ప్రకటించివున్నారు.

ఈ నెల 23 వ సౌదీ అరేబియా సరిహద్దునగల ఎమెని పట్టణంలో 180 మంది ఎమెని నాయకులు రాజీచర్చలు ప్రారంభిస్తారు. రెఫరెండం ఏర్పాట్లు ఆలోచిస్తారు. అందులో ఎమెనీప్రజలు తమ భవితవ్యం నిర్ణయించుకుంటారు. అయితే 1962 నవంబరు పరిపాలించిన రాచరికం తిరిగి నిర్వర్తనే ప్రసక్తే లేదని రిపబ్లికన్లు ప్రకటించారు. మహమ్మద్ అల్‌బదర్ కుటుంబంతోసహా దేశం విడిచివెళ్లాలని వారివాదన. రిపబ్లికన్లకు అండగా నిలబడుతున్న దేశం అరబ్ రిపబ్లిక్.

ఎమెన్ వైశాల్యం 74 వేల చ. మైళ్ళు. జనాభా 50 లక్షలు. 1962 సెప్టెంబరులో రిపబ్లికన్లు అధికారంలో కొచ్చారు. ఇమాం పర్వతాల్లోకి పారిపోయాడు. ఆయనకు సౌదీ అరేబియాలో సహాయం చేస్తూవచ్చారు.

ఎమెన్‌లో యుద్ధవిరమణట్లు బ్రిటిష్ విదేశాంగశాఖ వార్తా పెల్లడించింది.

దేశసమైక్యతకు సర్దార్ పటేల్‌కృషి

లక్ష్మీపురం యువజన సంఘం జోహార్లు

మద్రాసు, నవంబరు 1: "సర్దార్ వల్లభాయ్‌పటేల్ కార్యశూరుడు. బహుకొద్దిగా మాట్లాడేవారు. చెప్పేది ఆచరించి చూపే రాజనీతిజ్ఞుడు. విధి నిర్వహణ తత్పరుడు. దేశశ్రేయస్సే ఆయన ప్రధానంగా ఎంచారు. దేశసమైక్యతకు ఆయన ప్రశంసనీయమైన కృషిచేశారు." అంటూ మొన్న సాయంత్రం లక్ష్మీపురం యువజనసంఘం హాలులో జరిగిన సభలో వక్తలు జోహారులర్పించారు. సర్దార్ పటేల్ 89 వ జన్మదినోత్సవసందర్భంగా జరిగిన ఈ సభకు ప్రారంభంలో శ్రీ కె. ఆర్. ఆర్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ పి. ఆర్. వెంకట్రామన్ స్వాగతవచనాలు పలుకుతూ, సర్దార్‌పటేల్‌ను భారతజాతి మరచిపోతున్నదనీ, అలా జరుగనివ్వరాదని అన్నారు. శ్రీ కె. ఆర్. ఆర్. శాస్త్రి మాట్లాడుతూ, రాజుల జీవిత కాలంలో వాళ్లకిచ్చే భరణాల కోటి ప్రమాదము వాటిల్లదని సర్దార్‌పటేల్ వాళ్ళకు హామీ యిచ్చివున్నారన్నారు. శ్రీ వి. రాజగోపాలాచారియార్ మాట్లాడుతూ ఆయన బతికివుంటే కాశ్మీరు సమస్య ఏనాడో పరిష్కారమై వుండేదని, హిందువులంతా యిప్పుడు ఒకటి అయితే ఎలాటి సమస్యలు వుండవని అన్నారు. శ్రీ సి. ఎం. త్రివేదిగారు మాట్లాడుతూ, కాంగ్రెసు వ్యవస్థలో సమైక్యతను కాపాడేవి మిత్రమా సర్దార్‌పటేల్ ఇతరులకు తన స్థానమిచ్చే వారన్నారు. శ్రీయుతులు శ్రీనివాసన్, వి. మహాలింగ అయ్యర్, రామస్వామిశ

ఆర్థికాభివృద్ధితోపాటు భావ సమైక్యతకూడా సాధించాలి

విజయవాడసభలో ప్రధాని శ్రీ శాస్త్రి విజ్ఞప్తి: కామరాజుచే శ్రీ సంజీవరెడ్డి విగ్రహావిష్కరణ

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి] విజయవాడ, నవంబరు 9:

దేశంలో ఆర్థికాభివృద్ధితోపాటు భావ సమైక్యతకూడా సాధించాలనీ, మతసామరస్యము, రాష్ట్రభాషా దురభిమానాల విసర్జన-ఇవి దేశ పురోభివృద్ధికి అతి ముఖ్యమని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటిరాత్రి ఇక్కడ బ్రహ్మాండమైన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

నేటిసాయంత్రము గాంధీనగర్ కేంద్రములో కేంద్ర ఉక్కు, గనులమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంస్యవిగ్రహాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్పగార్లు ప్రసంగించారు. ప్రధానమంత్రికి పురపాలక సంఘము తరఫున అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ పౌరసన్మానపత్రమును సమర్పించి, పుష్పమాలా లంకృతులనుగావించారు. కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘం తరఫున శ్రీ బండి తిరుపతయ్య, విజయవాడనగర కాంగ్రెసు పక్షాన శ్రీ జి. ఎస్. రాజుగార్లు, జిల్లాపరిషత్ పక్షాన ప్రధానమంత్రి శ్రీ శాస్త్రికి సన్మానపత్రాలు సమర్పించి, పూలమాలలువేశారు. శాసనసభ్యుడు డా. టి. వి. ఎస్. చలపతిరావు ప్రధానికీ, కాంగ్రెసు అధ్యక్షునికీ నూతన వస్త్రాలు, శాలువలు బహూకరించారు.

ఈ సభకు కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరయిన ప్రతినిధులే కొందరు, ప్రముఖ కాంగ్రెసు నాయకులు హాజరయినారు. హాజరయినవారిలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదలశాఖ మంత్రి డా. కె. ఎల్. రావు, శాసనసభాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగార్లు వున్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ తమిళములోను, ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ఇంగ్లీషులోను ప్రసంగించారు. ఆకస్మికముగా వచ్చిన వర్షమువల్ల ప్రధాని ఉపన్యాసానికి అంతరాయము కలిగింది. పూర్తిగా ఉపన్యసించకుండనే, మధ్యలోనే వారు తమ ప్రసంగాన్ని ముగించవలసివచ్చింది.

ప్రధానమంత్రి తమ ప్రసంగములో విజయవాడనగరము జగద్విదితమైనదనీ, పూర్వకాలంలో యీ నగరము రాజకీయ కేంద్రముగా వుండేదనీ చెప్పారు. ముఖ్యముగా స్వాతంత్ర్య పోరాటకాలములో, 1920–22 ప్రాంతములో యీ నగరానికి ఎనలేని ఖ్యాతి లభించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ నగరము మహానాయకులను సృష్టించినదనీ, ప్రధానమంత్రిగా తాను యీ నగరానికి మొట్టమొదటిసారి రాగలగడము ఎంతో సంతోషకరముగా వున్నదనీ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు. ప్రస్తుతము తమ దక్షిణాది పర్యటనలో తాము మధురై, టూటికోరిన్, మద్రాసు, గుంటూరు, విజయవాడ నగరాలను సందర్శించామని శ్రీ శాస్త్రి అన్నారు. తమకు విన్న, యీరోజు గుంటూరు, విజయవాడ నగరాల్లో లభించిన స్వాగత సత్కారాలకు ఆయన తమ కృతజ్ఞతను వెల్లడించారు.

ప్రధానమంత్రి ఇంకా యిలా అన్నారు: "గత రెండురోజులుగా గుంటూరులో జరిగిన అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశములో ముఖ్యమైన రెండు తీర్మానాలు-ఆహార సమస్య, అంతర్జాతీయ వ్యవహారాలపైన- చేయడము జరిగినది. ఇవి చాలా ముఖ్యమైనవి. ఆంధ్రప్రదేశ్ చాలా పెద్దరాష్ట్రము. తూర్పుప్రాంతము యింకా ఎక్కువగా అభివృద్ధిచెందాలనీ, సౌభాగ్యవంతమవాలనీ ఆకాంక్షిస్తున్నాను. తద్వారా మొత్తము దేశమే పురోభివృద్ధిచెందాలనీ, చెందుతుందనీ నా ఆశ."

(ఈ సమయములో స్వల్పముగా వర్షపు జల్లులు పడడము ప్రారంభించింది) వర్షాగమన మాచరిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇలా అన్నారు: "వర్షము రావడము మంచిదే. ఎక్కువ వర్షములురావాలనీ, ఎక్కువ ఆహారము పండించాలనీ మనమందరము కోరుకుంటాము. మనము ఆహారపదార్థాలు, పారిశ్రామిక వస్తువులు, లదితరమైన పరికరాలు మొదలైనవి ఎక్కువగా ఉత్పత్తి చేస్తే ఇతదేశాలనుండి మనము చేసుకుంటున్నవి దిగుమతులను తగ్గించుకోవచ్చు.

అయితే ఈ సందర్భములో మనము ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆర్థికాభివృద్ధితోపాటు, మనము భావసమైక్యతను కూడా సాధించాలి. మతసామరస్యము, భాషా రాష్ట్రాల దురభిమానాల విసర్జన, పరస్పర దురభిమానాల నిర్మూలన-ఇవి దేశ సర్వతోముఖాభివృద్ధికి చాలా ఆవశ్యకము అని విజ్ఞప్తి చేస్తున్నాను."

(ఈ సందర్భంలో వర్షము మరీ అధికము కాజొచ్చింది.)

ముఖ్యమంత్రి ఎన్నిక ఆదర్శప్రాయం

ప్రధానమంత్రి వర్షము అధికముకావడము చూచి తమ ప్రసంగాన్ని ముగించ నిశ్చయించామని సభికులకు తెలియజేసి ఇలా అన్నారు: 'మీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి-కమ్మవారు ఓటర్లలో 70 శాతముగావున్న నియోజకవర్గమునుండి ఎన్నుకోబడడము చాలా సంతోషముగావుంది. ఈ ఉదంతము దేశము మొత్తానికే ఆదర్శప్రాయమైనది. అభిప్రాయ భేదాలు, స్పర్థలు అనేవి నాయకులలోనేకాని, ప్రజలలోలేవు. నవభారత నిర్మాణముకోసం, నూతనసమాజ నిర్మాణముకోసం మీరంతా కృషి చేయాలని నేను మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను."

(ఈ సమయంలో వర్షము మరీ జోరుగా కురవడములో శ్రీ శాస్త్రి తమ ప్రసంగాన్ని ముగించారు.) అంతటితో సభ ముగిసింది.

శ్రీ శాస్త్రి దీర్ఘోపన్యాసము చేస్తారని ఎంతో ఆశతో గంటలకొలది వేచివున్న వేలాది ప్రజానీకానికి-వర్షము మూలముగా ప్రధాని ఉపన్యాసానికి అంతరాయము కలగడంతో-తీవ్రమైన అశాభంగము కల్గింది.

అంతకుపూర్వము కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్, శ్రీ సంజీవరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనవిమ్మట సభలో ప్రసంగించారు. శ్రీ కామరాజు తమ ప్రసంగములో దేశపరిస్థితులను, ముఖ్యముగా ఆహార సమస్యను ప్రస్తావించి, ఒకవైపున రైతుకు న్యాయమైన ధరలు ముట్టజెబుతూనే, రెండవవైపున వినియోగదారులకు ఆహార పదార్థాలు అందజేయవలసిన అవశ్యకతను నొక్కి వక్కాణించారు.

శ్రీ కామరాజు ఇంకా ఇలా అన్నారు: "మనదేశ నాయకులలో ఒకరైన శ్రీ సంజీవరెడ్డి విగ్రహాన్ని అందముగా తయారుచేసి, ఇక్కడ ప్రతిష్ఠించడము సంతోషముగావుంది. మీ విజయవాడ నగరములో చాలా విగ్రహాలు ఉన్నాయి. అందువల్ల మీ పట్టణానికి విగ్రహాల నగరమనన్నా అతిశయోక్తి లేదు. ఈ రోజున నేను శ్రీ సంజీవరెడ్డి యొక్క విగ్రహాన్ని ఆవిష్కరించగలగడము ఎంతో ఆనందదాయకముగా వున్నది. శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా సేవచేస్తూ వున్నారు. దేశప్రజల సౌభాగ్యానికి పాటుపడడమే ఆయన ఆశయము. నేడు ఆయన కేంద్రములో వుంటున్నారు. ఆయనకు ఇటు సంస్థలోను, అటు పరిపాలన నిర్వహణలోను చక్కని అనుభవము వున్నది. ఆయన దేశప్రజల సేవకేజీవితాన్ని అంకితము గావించారు. ఆయనపట్ల మీకువున్న ప్రగాఢ ఆదరాభిమానాలను యీరోజున యీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడముద్వారా వెల్లడించు కోవడము ముదావహము. ఈ పర్వదినాన నేనుకూడా మీ సంతోషములో భాగస్వామిని కాగలగడము నాకు చాలా సంతోషముగా వున్నది. ఎందువల్ల నంటే, శ్రీ సంజీవరెడ్డి నాకు సహోదరుని వంటివారు, తమ్మునికి గౌరవము కలుగుతున్నప్పుడు, సత్కారము జరుగుతున్నప్పుడు అన్నకు సంతోషముగా వుండదా? మీరుకూడా శ్రీ సంజీవరెడ్డివలె దేశసేవకు పూనుకోవాలని నా విజ్ఞప్తి."

కాంగ్రెసు అధ్యక్షులు ఇంకా యీ విధముగా ప్రజల నుద్బోధించారు: "మీ విజయవాడ నగరము స్వాతంత్ర్య పోరాటములో ప్రముఖమైన పాత్రను నిర్వహించింది. 1921 వ సంవత్సరములో విజయవాడలో సమావేశ మైనప్పుడే మహాత్మాగాంధీ నాయకత్వాన స్వాతంత్ర్య తీర్మానము చేసింది. అదే మన స్వరాజ్యానికి పునాది. అనాడు మహాత్మాగాంధీ స్వరాజ్య సంపాదనకు 25 లక్షలమంది వలంటీర్లు కావాలని, 3 కోట్ల మంది కాంగ్రెసు సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. తనకు యిచ్చిన 'కోటా' పూర్తిచేయడములో "ఆంధ్ర" ఆనాడు అన్ని రాష్ట్రాలలోను అగ్రగామిగా నిలచింది. అంతేకాదు, సత్యాగ్రహ సమరము, వస్త్రుల నిరాకరోద్యమములను ప్రారంభించడానికి ఆంధ్రులు గాంధీజీ అనుమతినికూడా కోరారు. ఆనాటి ఆత్మధులు అంతటి ఉద్రేకము, సాహసము, దేశభక్తి ప్రదర్శించారు. ఇది దేశానికి గౌరవప్రదము; గర్వకారణము కూడా."

ప్రమాణాల స్థిరీకరణ అంతర్జాతీయసంస్థ ఆరవ వార్షికోత్సవ సందర్భంలో నవంబరు 9 న భారత తంతి తపాలాశాఖ జారీచేసిన 15 పైసల ప్రత్యేక తపాల బిళ్ళ.

శ్రీ లక్ష్మీనరసయ్య కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవం 9: పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నవంబరు 17 వ తేదీన విమానంలో బయల్దేరి బెంగుళూరు వెళ్తారు. అక్కడినుండి ఆయన మదనపల్లి వెళ్తారు. నవంబరు 18 వ తేదీన వాయల్పాడు తాలూకాలో పర్యటిస్తారు. నవంబరు 19 వ తేదీన పుంగనూరు తాలూకాలో, నవంబరు 20 వ తేదీన మదనపల్లి తాలూకాలో పర్యటించి నవంబరు 21వ తేదీన రాజధానిని చేరుకుంటారు.

కాకినాడలో రెండు పూరింళ్లు దగ్ధం

కాకినాడ, నవంబర్ 6: దీపావళి టపాకాయల ఫలితమా అంటూ మొన్నరాత్రి ఇక్కడ జగన్నాయక్‌పురంలో రెండుపూరిళ్లు దగ్ధమైపోయాయి. అగ్నిమాపకదళము వారంలిమంటల నార్పాడు. రిటెన్యూ డివిజనల్ ఆఫీసరు (శ్రీ బాబూరావు, కాలిపోయిన ఇళ్లవారికి అనసరసహాయపు ఏర్పాట్లు చేశారు.

కత్తినేరాలకు జరిమానాలు

బందరు, నవం 6: కత్తినేయి, కత్తిపాలు అమ్మినందుకుగాను ఇద్దరికి రు 175 ల చొప్పున, నలుగురికి రు 300 ల చొప్పున, ఒకరికి రు 100 జరిమానాలను అదనపుజిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ కె. కమాలుద్దీన్ విధించారు.

ఆహార పదార్థాల తనిఖీ ఇన్‌స్పెక్టరు శ్రీ మహమ్మద్‌గౌస్ ప్రాసిక్యూషన్ నడిపారు.



గుంటూరు పురవీధులలో జరిగిన ఊరేగింపులో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్; కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి.

ప్రతిపక్షాలు గెలిస్తే మరో విప్లవం: అయూబ్ హెచ్చరిక

అరాచకం రాగలదట: పోలింగ్ కొట్లాటల్లో 18 మంది మరణం: అయూబ్ అవినీతిపరుడని ఫతిమా విమర్శ

ఢాక్కా, నవంబరు 8: ఫతిమా జిన్నా అధ్యర్యాన సంయుక్త ప్రతిపక్షం గనుక అధికారంచేపట్టి కల్లోలం సంభవిస్తే దేశంలో మరో విప్లవం సంభవమని అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు ఒక హెచ్చరిక చేశారు, ప్రజలు వారికే వోటుచేస్తే తాము ఆమోదించక తప్పదని, అయితే దాని ఫలితంగా నిరంకుశత్వం, చట్టబాహిత్యం, అశాంతి ఏర్పడి ప్రజలు సహించలేని పరిస్థితిరాగలదని చెప్పారు.

విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు.

"కేంద్రంలో స్థిరమయిన బలమయిన ప్రభుత్వం వుండితీరాలి. రాష్ట్రాలకు పూర్తి స్వయం పాలనాధికారం వుండాలి. ఉభయ పాకిస్తాన్లు పర్వణవడుతూ వుండడం, చివరకు ఒకదానినుంచి మరొకదానిని విడదీయడం, సిద్ధాంతంగా కనపిస్తున్నది."

"పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తిరిగి జీవం పోయలేము. అది క్రుళ్లిన వ్యవస్థ. బనం త్రోసి పారవేసిన చెత్త. 1958 మునుపు నాలుగేళ్లపాటు ఆ పార్లమెంటరీ వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా వుండినదీ ప్రజలు అనుభవరీత్యా తెలుసుకొన్నారు."

"ఇస్లాంకు వ్యతిరేకంగా నేను ఏమీ చేయడంలేదు. ముస్లిం పెద్దల సలహా ప్రకారనే బహు భార్యాత్వం నిషేధించాము. స్త్రీల పిల్లల శ్రేయస్సు దృష్ట్యానే ఇది జరిగింది."

"నేను నియంతపాలన పద్ధతి ప్రవేశపెట్టలేదు. ప్రాతిపదిక ప్రజాస్వామ్యం ప్రజలకు వోటు హక్కు వినియోగంలోగల అర్థాన్ని లక్ష్యాన్ని మొదటిసారిగా మన చరిత్రలో నొక్కివెపుతున్నది."

అవినీతికి కారకుడు: అయూబ్‌పై ఫతిమా విమర్శ

దేశంలో విద్యలవిడిగా అవినీతి వ్యాపించడానికి అయూబ్ కారకుడని ఫతిమా జిన్నా ఆరోపించింది. ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నది.

1958 కి మునుపే చాలా సంవత్సరాలుగా అయూబ్ అధికారం వశంచేసుకోవడానికి ప్రయత్నిస్తూవచ్చాడు. ఒక క్రొత్తరకం ధనిక వర్గాన్ని, అధికార వ్యామోహపరులను సృష్టించాడు. ఆయనకు తూర్పుపాకిస్తాన్ అంటే అసలేపడదు. సైనికుడుగా ఆయన వ్యక్తిగత ప్రవర్తన మంచిదికాదు."

18 మంది మరణం

పశ్చిమ పాకిస్తాన్‌లో జరిగిన 9 రోజుల పోలింగులో ఇప్పటికి మొత్తం 18 మంది దాకా అల్లర్లలో మరణించారు. 300మందికి పైగా గాయపడ్డారు. నిన్న కరాచీలో స్త్రీల పూరేగింపుపై గూండాలు దాడిచేశారు. ఇండ్లలోకిపారిపోయిదాక్కున్న స్త్రీలను కూడా పట్టుకుని కొట్లాగు.

10 తేదీనుంచి తూర్పు పాకిస్తాన్‌లో పోలింగు ప్రారంభమవుతుంది.

అయూబ్ పదవీ విరమణ

సైనిక పదవులనుంచి అయూబ్ 1960 ఫిబ్రవరి 16 వ విరమణ చేసినట్లు నేటి అసాధారణ గెజెట్‌లో ఒక ప్రకటన వెలువడింది. ఆతేదీనుంచి ఆయనను పింఛన్‌దారుల జాబితాలో చేర్చినట్లు ఇంత ఆలస్యంగా ఎందుకు ప్రకటించనదీ కారణాలు తెలుపలేదు.

పాకిస్తాన్ అధ్యక్షుడు తన హయాంలో ప్రభుత్వ జీతం పుచ్చుకునే వుద్యోగంలోవుండరాదన్న రాజ్యాంగ నిబంధన కనుగుణంగానే ఈ చర్య తీసుకున్నట్లు ప్రతిపక్ష నాయకులు భావించారు.

కాశ్మీరు పూర్తివిలీనం: పాక్ నిరసన

కరాచీ, నవంబరు 8: కెనడా ఆమర్చిన అణు రియాక్టరును అణ్వస్త్రాల తయారీకి వినియోగించాలని భారత్ నిశ్చయించినట్లు వెలువడిన వార్తపట్ల పాకిస్తాన్ చాలా ఆందోళన చెందినట్లు అయూబ్‌ఖాన్ నేడు చెప్పారని రేడియో పాకిస్తాన్ తెలిపింది. లాహోరులో విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ తన ఈ ఆందోళనను కెనడాకు తెలియబరచిందనిగూడా అన్నారు.

ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ అయూబ్ జమ్ము-కాశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తినిరద్దు చేయగోరుతూ భారత పార్లమెంటులో అవధి కారబిల్లును ప్రవేశ పెట్టనున్న విషయమై పాకిస్తాన్ తన నిరసనను భారత్‌కు తెలిపిందన్నారు.

సంజీవరెడ్డి ఒక్కరే రాజ్యసభ స్థానానికి పోటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 10: రాజ్యసభకు శ్రీ జె. సి. నాగిరెడ్డి ఖాళీస్థానానికి కాంగ్రెసుపక్ష అభ్యర్థిగా కేంద్ర ఉక్కు,గనుల శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి దాఖలు చేసిన అభ్యర్థిపత్రములు సరిగా ఉన్నవని ఎన్నికోద్యోగి శ్రీ జి. వి. చౌదరి యివ్వాళ పరిశీలనానంతరం నిర్ణయించారు. శాసనసభ నియోజకవర్గంనుంచి ఏర్పడిన ఈ ఖాళీకి శ్రీ సంజీవరెడ్డి ఒక్కరిదే నిన్నను ఆఖరు రోజువరకు ఎన్నికోద్యోగివద్ద దాఖలైఉన్నది. ఉపసంహరణలకు నిర్ణయించిన 14 వ తేదీన శ్రీ సంజీవరెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికోద్యోగి ప్రకటించవచ్చు.

వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత

—కేంద్రమంత్రి డే సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి.)

హైదరాబాదు, నవంబరు 10: ఇప్పుడు మనం వ్యవసాయరంగంపై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం వచ్చిందని కేంద్ర సహకారం, పరిచాయతీరాజ్, సమాజవికాసశాఖల మంత్రి శ్రీ ఎస్. కే. డే నవంబరు 5 వ తేదీన నల్గొండ జిల్లాలోని సూర్యాపేటలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

ఆయన సూర్యాపేట పంచాయతీసమితి సభ్యుల నుద్దేశించి మాట్లాడారు.

పంచాయతీరాజ్యాన్ని వికేంద్రీకరించటంలో కల ప్రాతిపదిక సూత్రాలను ప్రజలు అర్థం చేసుకోవాలని శ్రీ డే విజ్ఞప్తి చేశారు.

పర్యటనలో కేంద్రమంత్రివెంట రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య వెళ్లారు.

పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి అతిథులను ఆహ్వానించారు. నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి వందనసమర్పణ కావించారు.

శ్రీ డే నిన్న ఉదయం హైదరాబాదులో నవివాలయంవద్ద సహకార, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన రాష్ట్రప్రభుత్వాధికారులతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం. ఆనంతరామన్‌కూడా పాల్గొన్నారు.

సమావేశానంతరం పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ డే ఈ శాఖల కార్యకలాపాలను సమీక్షించే ఉద్దేశంతో ఈ సమావేశం జరుపబడిందని, ఏ ప్రత్యేక సమస్యనుగూర్చి చర్చింపలేదని తెల్పారు.

అణ్వస్త్ర ఉత్పత్తికి శాస్త్రి నిరాకరణ

గార్డియన్ పత్రిక ప్రశంస

లండన్, నవంబర్ 9: భారత్ అణ్వస్త్రాలను ఉత్పత్తిచేయాలని పార్టీ సహచరులు కోరిన కోర్కెను త్రోసిపుచ్చటంలో భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సరియైన పని చేశారని వార్తాపత్రిక 'గార్డియన్' తన సంపాదకీయంలో పేర్కొన్నది.

అణుబాంబును ఉత్పత్తిచేయాలనేకోర్కెను అర్థం చేసుకోవచ్చునని, బ్రిటన్, ఫ్రాన్సు, చైనాదేశాలు అణ్వస్త్రాలను కోరటానికి ఎంతటి బలమైన కారణాలున్నాయో భారత దేశానికిగూడా అంతటి బలమైన కారణాలు ఉన్నాయని ఈ వార్తాపత్రిక వ్రాసింది. "శ్రీ శాస్త్రి ఈ కోర్కెను త్రోసిపుచ్చటంలో సరైనపని చేశారు. ఎలా చేయటానికి కారణం కేవలం అణ్వస్త్రబలంకల భారత్‌కు కాంగ్రెసు అధ్యక్షులో నిండిన భారత్‌కు సామ్యం ఉండదని కాని ఆరవ అణ్వస్త్రరాజ్యం లభిస్తే ప్రపంచంలో అణ్వస్త్రసహితరాజ్యాల సంఖ్య తగ్గేమాటకాక పెరిగిపుడుతుందనికాని కాదు. అణుకర్మాగారం విషయంలో కెనడాకు, మాస్కోనుంచి విషయంలో ప్రపంచానికి భారత్ యిచ్చిన హామీలు కూడా కాదు.

"ఇప్పటి సాధారణ పరిస్థితులలో ఆయిన జాతీయ శ్రేయస్సును బట్టి ఆలోచిస్తే మరికొన్ని కారణాలు కనబడతాయి" అని 'గార్డియన్' సంపాదకీయంలో పేర్కొన్నది.

"ఏమయ్యా, ఇది ముమ్మాటికి నిజము...

HIGHWAY SERVICE

... బర్మా-షెల్ హైవే సర్వీస్ స్టేషన్‌ల వలన ప్రయాణము చాలా సులువైంది."

"అవును, ట్రక్ డ్రైవర్‌ల అవసరములను దృష్టిలో నుంచుకొని బర్మా-షెల్ వారు హైవే సర్వీస్ స్టేషన్‌లను ఎక్కువ చేశారు."

ఎరుపు మరియు తెలుపు త్రికోణము గుర్తు గల హైవే సర్వీస్ స్టేషన్‌ల వద్ద ఈ సదుపాయములు లభించును.

- పెద్ద ట్రక్‌లు పోవుటకు స్థలము.
- రాత్రి సమయమందు ఎక్కువగా దీపములు
- పెద్ద ట్రక్‌లను ఆపుకొనుటకై విశాలమైన స్థలము
- దుస్తులు, చేతులు కడుగు కొనుటకు, విశ్రాంతికి గదుల ఏర్పాటు
- తినుటకు, త్రాగుటకు సదుపాయములు
- త్రాగుటకు చల్లని నీరు
- మోటారులను కడుగుటకు పరీక్షించుటకు సదుపాయములు
- ట్యూబులు దాగు చేయుటకు, టైర్‌లలో గాలిని నింపుకొనుటకు సదుపాయములు
- కావలసిన యెడల అరనపు టైర్‌లు, బ్యాటరీలు, ఇతర సామానులు దొరుకును.
- రేడియేటరుకు నీరు

కొన్ని హైవే సర్వీస్ స్టేషన్‌ల వద్ద మాత్రమే ఈ క్రింది అదనపు సదుపాయములు గలవు.

- చిన్న, పెద్ద వసతులు, అనగా, గ్రేకులు, వర్క్‌షాప్ ఫిట్టర్లు, వీల్డింగ్ మెకానిజమ్ మొదలైనవి సరి చేయుటకు—మెకానిక్ వుండును.
- టైర్ వల్కనైజింగ్ సదుపాయములు
- ఇంతేకాక టెలిఫోన్

ఇంకేమైన వివరములకు ఏ హైవే సర్వీస్ స్టేషన్ వద్దనైనా అడగండి.

HIGHWAY SERVICE

బర్మా-షెల్ హైవే సర్వీస్ యొక్క చిహ్నము

పై సదుపాయములు ఉచితము. కాని కొన్నిగోడౌనుల నుండి, వారినేత కొనబడిన వస్తువులతో మరియు ఆహారమునకు డబ్బు వసూలు చేయబడును.

BBS-11 TEL



నెహ్రూనగర్ (గుంటూరు)లో కేంద్ర దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ నందాతో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి ముచ్చటిస్తున్నప్పటి దృశ్యం.

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ కార్తిక శు॥ సప్తమి 1964నం॥ నవంబరు 11 బుధవారం
బు॥ సప్తమి తె. 4-55; ఉత్తరాషాఢ ఉ. 8 25; వర్జ్యం ప. 12-51 ల 2-37 కు.
శు॥ అష్టమి నవంబరు 12 గురువారం
గు॥ అష్టమి పూర్తి; శ్రవణం ప.11-01; వర్జ్యం ప. 3-21 ల 5-05 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ కార్తిక శు॥ సప్తమి
బుధవారం

అణుబాంబు

చైనా చేసినట్లు భారతదేశం కూడా అణుబాంబును నిర్మించాలా వద్దా అన్నది ఇప్పుడు దేశంలో ప్రభుత్వానికీ, ప్రజలకు కూడా పెద్ద సమస్య అయింది. పూర్వం సంగతి ఎట్లావున్నా ఇప్పుడు చైనా ఒక బాంబును నిర్మించి పరీక్షచేసిన అనంతరం అనేక కారణాలచేత దేశాన్ని ఈ సమస్య వేధిస్తున్నది. బాంబును నిర్మించాలంటున్న వాళ్లూ వున్నారు; అక్కర లేదంటున్నవాళ్లూ వున్నారు. ఈ సమస్యలోవున్న సాధక బాధకాలు ఉభయ వర్గాలవారికి తెలుసు. ఇది ఎంత ఖర్చుతో కూడిన పనోకూడా అవగతం అయిన విషయమే. అయినా దేశంలో ఇప్పుడు ఈ రెండు వర్గాలు ఏర్పడివున్నాయి.

గుంటూరులో జరిగిన అఖిల భారత కాంగ్రెసు సంఘం చర్చల్లో ఈ విషయం విశదమైంది. దేశంలో అధికారంలో వున్న పక్షంలో కూడా బాంబు నిర్మాణంపై రెండు రకాల అభిప్రాయాలు వున్నాయి. ఈ విషయంపై కార్యవర్గం చేసిన తీర్మానాన్ని అఖిల భారత కాంగ్రెసు సంఘం ఆమోదించినా, కాంగ్రెసు పక్షంలో ఈవిషయంపై పాటమరించిన అభిప్రాయభేదాలు గుంటూరులో బయటికి వచ్చాయి.

ఇది అంతా చూడగా ఒక విషయం తోస్తుంది: ఈ సమస్యను గూర్చి ఇట్లా బహిరంగంగా, ఇంత ఆడంబరంగా చర్చచేసి దానిని రచ్చకు ఈడ్వవడం అవసరమా? ప్రభుత్వం ఈ విషయంలో ఇంకా ఒక నిర్ణయానికి రావలసి వుందిగనుక, దానిని పార్లమెంటులో చర్చించవలసిన సముచితమవుతుంది; అంతేగాని కాంగ్రెసు సంస్థ తనలో ఈబాంబు సమస్యపై వున్న అభిప్రాయభేదాలను ఈ విధంగా బయటపెట్టుకొనడం దేనికి? బయటపెట్టుకొని నీతివాదంచేత తమ ఆలోచనను ప్రధానమంత్రి సమర్థించుకోవలసిన అవసరం ఏమిటి?

బాంబును నిర్మించాలంటే విపరీతమైన ఖర్చుకు సిద్ధం కావలసివుంటుంది. ఆ స్థోమతు మనకు లేకపోవచ్చు. కాని అణుబాంబులను తయారుచేస్తున్న అన్ని రాజ్యాలు స్థోమతు వుండే చేస్తున్నాయా అన్న ప్రశ్న ఉదయిస్తుంది; పైగా ఈ బాంబు ఇప్పుడు ప్రపంచం భవిష్యత్తుకు, బలాబల నిర్ణయానికి ప్రధాన విషయంగా తయారైంది. ఈ సంగతి ప్రభుత్వానికి తెలుసు. అయితే ఒక వంక ప్రపంచంలో సర్వే సర్వత్రా నిరాయుధీకరణను, అణ్వస్త్ర నిషేధాన్ని కోరుతూ భారతదేశంకూడా ఇటువంటి బాంబును నిర్మించడంలో ఔచిత్యము, అర్థము వుండిదనే విషయాన్నికూడా ఆలోచించుకోవాలి. ఇట్లా దీనికి సంబంధించిన విషయాలు, పరిస్థితులు ఒకదానికొకటి సంబంధం లేకుండా కన్పిస్తున్నాయి. వాన్నింటిని మించి ఇందులో దేశరక్షణకు సంబంధించిన వ్యవహారంకూడా ఇమిడివుంది. కాబట్టి ఇందుకు సంబంధించిన చర్చ లేమి, నిర్ణయాలేమి ప్రభుత్వస్థాయిలో గోప్యంగా జరగడమే మంచిదనిపిస్తుంది.

ప్రభుత్వమేమి, కాంగ్రెస్ పక్షమేమి ఈ అణుబాంబు సమస్య విషయంలో ఇంకో విషయాన్నికూడా గుర్తించవలసి వుంది. ఇది దేశం అంతకూ దేశరక్షణ వ్యవహారానికి, ప్రతిష్ఠకు సంబంధించినవిషయం. దానిపై కాంగ్రెస్ పక్షం మాత్రం ఒక నిర్ణయానికివచ్చి దాన్ని అనులుజరిపితే, ఇతర పక్షాలకు అది ప్రచారసాధనం కావడమేగాక, అది ఏకపక్ష నిర్ణయంగా పరిగణింపబడుతుంది. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వము, కాంగ్రెస్ సంస్థ అన్ని పక్షాలతోను చర్చించడం, వారి అభిప్రాయాలను తెలుసుకొనడం అవసరం. అందువల్ల ఈ సమస్యను ఇట్లా కాంగ్రెస్ సంఘాలలో చర్చకు పెట్టేకంటే, పార్లమెంటులో చర్చకుపెట్టి పార్లమెంటుచేసే నిర్ణయం ప్రకారం ప్రభుత్వం నడుచుకోవడం సమంజసమనిపించుకుంటుంది. ఆ నిర్ణయం ఏమి అయినా, అది ఏకగ్రీవమైనదిగా వుండని పక్షంలో, బాంబు చర్చ తెగపాగి, వృథా కాలయాపనకు దారితీసి, అనవసరంగా దేశాన్ని గగ్గోలు పెట్టే సమస్యగా పర్యవసిస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వము, కాంగ్రెస్‌పక్షము కూడా గుర్తించడం మంచిది అంతేగాక, ఇప్పుడు ఈ విషయంలో ఏమి ఆలోచన చేసినా ముందు ముందు చేయగల పనులకు అది ప్రతిబంధకం కాకుండా కూడా చూడవలసివుంది.

కాంగ్రెసు వాదులతో సన్నిహిత సంబంధం

మంత్రులకు సూచన

న్యూఢిల్లీ (గుంటూరు), నవం 8: మంత్రులు తమ పర్యటన సందర్భంలో పర్యూట్ హౌస్, గెస్ట్‌హౌస్ బంగళాల్లోగాకుండా స్థానిక కాంగ్రెసువాదులతో కలిసి లేదా కాంగ్రెసు కార్యాలయాల్లో బస చేయాలని బీహారుకుచెందిన ఇద్దరు సభ్యులు నేడు ఎ. ఐ. సి. సి. సమావేశంలో కోరారు.

ఇందుకు సంబంధించిన తీర్మానమును శ్రీ భిఖారీ మిశ్రా ప్రతిపాదించగా శ్రీ చోటేలాల్ వ్యాస బలపరచారు. చుట్టూ అధికారులు చేరివున్న మంత్రులదగ్గరికి కాంగ్రెసువాదులు పోవడం కష్టంగా వుంటున్నదని, పైన జెప్పినట్లు చేసేనే మంత్రులపట్ల కాంగ్రెసు కార్యకర్తలలో విశ్వాసము పునరుద్ధరింప బడుతుందని శ్రీ వ్యాస, శ్రీ మిశ్రాగార్లు అన్నారు.

కాంగ్రెసు కార్యకర్తలతో మంత్రులు సన్నిహిత సంబంధము తప్పక కల్గివుండాలంటూ, మంత్రులు కాంగ్రెసు నాయకులతో కలిసి బసచేయాలన్న ప్రతిపాదన ఆచరణ సాధ్యంకాదని డా. రామ్ సుభగ్‌సింగ్ కాంగ్రెసు కార్యవర్గం తరఫున చెప్పారు. ఆ తరువాత శ్రీ మిశ్రా తమ తీర్మానమును ఉపసంహరించుకున్నారు.

ఎన్నికలసమయంలో తప్ప, ఇతరసమయంలో కాంగ్రెసు కార్యకర్తలతో సంబంధంకల్గివుండాలన్న విషయాన్ని మంత్రులు ఎట్టించుకోవడంలేదని శ్రీ మిశ్రా అన్నారు.

ప్రజలతో ముఖ్యంగా కాంగ్రెసు కార్యకర్తలతో మంత్రులు సంబంధం పోగొట్టుకోరాదన్న విషయాన్ని శ్రీ మిశ్రా సకాలంలో కార్యకర్తల దృష్టికి తెచ్చారనీ, కాంగ్రెసు కార్యకర్తలతో సన్నిహితసంబంధం కల్గివుండటం, వారి కార్యక్రమాలలో పాల్గొనటం మంత్రుల విధి అనటంతో తాము ఏకీభవిస్తున్నామని మి. రామ్‌సుభగ్‌సింగ్ అన్నారు.

కృశ్చేవ్ పతన హేతువులు

గతవత్సరంలో జరిగిన రష్యా నియంత క్రుశ్చేవ్ పతనమునకు దారితీసిన రాజకీయ పరిణామం యేమై ఉంటుంది? అనే విషయమై ప్రపంచ వ్యాపితంగా తర్జన భర్జనలు వినిపిస్తున్నాయి. ఈ మార్పువలన రష్యా విదేశాంగ విధానంలోనూ, జాతీయ విధానములోనూ మార్పులు రానున్నవా? ఆ మార్పులవలన తిరిగి యుద్ధోన్మాదం పెంగనుందా? ఈక్రమంలో రష్యా—చైనా తిరిగి ఒకటై పోయే అవకాశములు వున్నవా అనే విషయాలకు స్పష్టమైన అర్థం కనుపించక లేదు. కాని రష్యన్ రాజకీయ పరిణామమును కమ్యూనిస్టు ప్రపంచంలో నడుస్తున్న తెరచెనుక అంతః కలహమును పరిశీలించిన వారికి క్రుశ్చేవ్ పతనం పెద్ద ఆశ్చర్యమును కలిగించదు.

సిద్ధాంత చర్చగా ప్రారంభమైన రష్యా చైనా వివాదం ఈ నాటిది కాదు. 1956 నుండి ఇది ప్రారంభమైంది. కాని ఈ వివాదం సుదీర్ఘ 1961 కి గాని బైట పడలేదు దీనితో స్పష్టమైన రెండు అభిప్రాయాలు వెలువడినవి. మూలమనే విషయం వెల్లడయింది రాజకీయ వివాదంగా రూపొందిన ఈ కలహం మొదటకు పరిహరించబడుతూ భాగములు పేరిగినవి. గాకుండా, వ్యక్తిగత కక్షగా మారి పొయింది. చైనా నాయకులు కమ్యూనిస్టు ధ్యేయం చెస్తున్నారని క్రుశ్చేవ్ అంటే— క్రుశ్చేవ్‌ను తొలగించకుండా రష్యాలో సంప్రదింపులు సాగించడమే సాధ్యం కాదనే స్థితికి వచ్చింది పరిస్థితి. వార్షిక అణు పరీక్షల నిషేధమును పెట్టబడి దారి విధానంతో సహజీవనం, తటస్థ దేశాలకు ఆర్థిక సహకారం అనేక్రుశ్చేవ్ సంఘ అంతర్జాతీయ రాజకీయాలలో చైనా విధానానికి ప్రత్యక్ష వైరుధ్యమైంది. ఈ నినాదముల చాటున, పెరుగుతున్న చైనా బలాన్ని, ప్రతిష్ఠను కించపరచను అనేక సంచర్చాలలో క్రుశ్చేవ్ ప్రయత్నించాడని, ఉదాహరణకు వియత్నాం సంఘర్షణలో, లావోస్ అంతర్యుద్ధంలోనూ చైనాను, దేశీయ కమ్యూనిస్టు శక్తులనూ బలపరచకుండా తటస్థత వహించడం, సరిహద్దు విషయంలో చైనా—భారతదేశం వివాదం పడుతుంటే కమ్యూనిస్టు శంగా ఉంటూ కూడా రష్యా భారత దేశానికి అయుధ సాయం చెయ్యడంవైరాలను చైనా పరిత్రి చూపుతుంది. అమెరికా రహితర స్వామ్యవాద దేశాలతో క్రుశ్చేవ్ సాగించిన అతి స్నేహంవలన తూర్పు యూరోపియన్ కమ్యూనిస్టు దేశాలలో క్రమ శిక్షణ అనేటూ లేకుండా పోయి రుమేనియా పోలండు బల్గేరియా లాంటి దేశాలు రష్యాతో సమాన స్థాయిలో ఉండే ప్రయత్నం చెయ్యడమే కాక అమెరికా అప్పులకు ఎగబాకడం, ఆ విధంగా కమ్యూనిస్టు ఐక్యతకు భంగం కలిగించడం సఖక జాతీయ పద్ధతులలో కూడా కమ్యూనిస్టు వ్యవస్థకు అవరోధం కలిగే పద్ధతులు క్రుశ్చేవ్ పెట్టినాడని, ప్రధాన పరిణామం కన్నా— విద్యావసర సరకుల ఉత్పత్తి పెంచుతో వ్యాపారంలో పోట పద్ధతికి అవకాశం కలిగించినాడని, అధికారమును తన స్వంత బంధుపర్గానికి, తన ఇష్టుర్లైనవారికి లభికారములు, అప్పులు ఇప్పుకొనుటకు వినియోగించినాడని స్టాలిన్ వీర పూజత్వాన్ని అణచివేసి, సమిష్టి నాయకత్వం కావాలని ప్రారంభంలో తలపెట్టిన క్రుశ్చేవ్ తుదకు తన స్వీయ వీర పూజ పద్ధతిని ప్రవేశపెటి, కమ్యూనిజానికి అర్థశత్రువులైన వారిని పెగడుతూ, తోటి కమ్యూనిస్టు దేశాలపైన, నాయకులపైన దుష్ప్రచారం కట్టినాడని చెప్పబడుతూంటే, రష్యన్ పాలక వర్గంలో ఈ రాద్ధాంతం ఒక సంవత్సరం నుండి ప్రారంభమైందని విషయజ్ఞులకు తెలుసు.

కాని అధికార రీత్యా ఏ కారణముల వల్ల క్రుశ్చేవ్ పైదొగవలసి వచ్చింది తెలుసు కొనడం కొంత కాలం పట్టవచ్చు. కాని, ఎందుకతడు వెళ్లవలసి వచ్చిందోఊహించను ప్రవదా పత్రిక పథకం (ఈయంత్రిక రష్యన్ కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక) కొంత వరకు వస్తుంది. క్రుశ్చేవ్‌ను తొలగించను కారణములను వివరించుచూ ప్రావ్దా "గుర్రపుల పథకాలు, అవరి అనా నిర్ణయాలు, వాస్తవానికి సంబంధం లేని తొందరపాటు నిర్ణయాలు అర్థంపర్థం లేని పథకాల ప్రయోగం, ప్రతి సమస్యను స్వీయ పద్ధతులలో, సొంతపనుల లాభానికి వినియోగించడం" లాంటి మాటలు వాడారు. ఈ వివరణ అర్థం మేమిటో వారికే తెలియాలి. అంతే కాకుండా క్రుశ్చేవ్‌ను ఎందుకు తొలగించవలసి వచ్చిందో వివరించిన ప్రకటనలో "అంతర్జాతీయ రాజకీయాలలో సహజీవన సూత్రం చేత రాజకీయాలలో వాడ పట్టిని కొనసాగిస్తాము" అని చెప్పుకొన్నారు. కాపుగ రాజకీయ కారణములన్నా— నాయకత్వం కొరకు సహజంగా ఉత్పన్నమైన పోటా పోటీలు ఫలితంగా క్రుశ్చేవ్ పతనమైనాడని, క్రుశ్చేవ్‌ను తొలగించిన బృందం అంచనా ఇక్కడ ఇక్కడ నిలబడడం సాధ్యం కాదని, తిరిగి నాయకత్వంలో పూర్వులు తప్పనిసరిగా ప్రవేశములు పూహిస్తున్నారు.

అధికారం కొరకు జరిగే సంఘర్షణకు పాలసీ మార్పులకు అంత పెద్ద సంబంధం లన్ని సందర్భాలలో నూ ఉండనక్కర్లేదు. మొన్న క్రుశ్చేవ్ పట్లించిన నేడు కొసిగినే బ్రెజ్నేవ్‌లు ప్రకటిస్తున్న సహజీవన సూత్రం కొత్తదేమీ కాదు. సరిగదా స్టాలిన్ అనుసరించిన "ప్రపంచమంత ఏ విధ సమస్యా సోవియంల లక్ష్యంలో జరిగిన రష్యా నియంత క్రుశ్చేవ్ పతనమునకు దారితీసిన పరిణామం యేమై ఉంటుంది? అనే విషయమై ప్రపంచ వ్యాపితంగా తర్జన భర్జనలు వినిపిస్తున్నాయి. ఈ మార్పువలన రష్యా విదేశాంగ విధానంలోనూ, జాతీయ విధానములోనూ మార్పులు రానున్నవా? ఆ మార్పులవలన తిరిగి యుద్ధోన్మాదం పెంగనుందా? ఈక్రమంలో రష్యా—చైనా తిరిగి ఒకటై పోయే అవకాశములు వున్నవా అనే విషయాలకు స్పష్టమైన అర్థం కనుపించక లేదు. కాని రష్యన్ రాజకీయ పరిణామమును కమ్యూనిస్టు ప్రపంచంలో నడుస్తున్న తెరచెనుక అంతః కలహమును పరిశీలించిన వారికి క్రుశ్చేవ్ పతనం పెద్ద ఆశ్చర్యమును కలిగించదు.

సిద్ధాంత చర్చగా ప్రారంభమైన రష్యా చైనా వివాదం ఈ నాటిది కాదు. 1956 నుండి ఇది ప్రారంభమైంది. కాని ఈ వివాదం సుదీర్ఘ 1961 కి గాని బైట పడలేదు దీనితో స్పష్టమైన రెండు అభిప్రాయాలు వెలువడినవి. మూలమనే విషయం వెల్లడయింది రాజకీయ వివాదంగా రూపొందిన ఈ కలహం మొదటకు పరిహరించబడుతూ భాగములు పేరిగినవి. గాకుండా, వ్యక్తిగత కక్షగా మారి పొయింది. చైనా నాయకులు కమ్యూనిజాన్ని ధ్వంసం చెస్తున్నారని క్రుశ్చేవ్ అంటే— క్రుశ్చేవ్‌ను తొలగించకుండా రష్యాలో సంప్రదింపులు సాగించడమే సాధ్యం కాదనే స్థితికి వచ్చింది పరిస్థితి. వార్షిక అణు పరీక్షల నిషేధమును పెట్టబడి దారి విధానంతో సహజీవనం, తటస్థ దేశాలకు ఆర్థిక సహకారం అనేక్రుశ్చేవ్ సంఘ అంతర్జాతీయ రాజకీయాలలో చైనా విధానానికి ప్రత్యక్ష వైరుధ్యమైంది. ఈ నినాదముల చాటున, పెరుగుతున్న చైనా బలాన్ని, ప్రతిష్ఠను కించపరచను అనేక సంచర్చాలలో క్రుశ్చేవ్ ప్రయత్నించాడని, ఉదాహరణకు వియత్నాం సంఘర్షణలో, లావోస్ అంతర్యుద్ధంలోనూ చైనాను, దేశీయ కమ్యూనిస్టు శక్తులనూ బలపరచకుండా తటస్థత వహించడం, సరిహద్దు విషయంలో చైనా—భారతదేశం వివాదం పడుతుంటే కమ్యూనిస్టు శంగా ఉంటూ కూడా రష్యా భారత దేశానికి ఆయుధ సాయం చెయ్యడంవైరాలను చైనా పరిత్రి చూపుతుంది. అమెరికా రహితర స్వామ్యవాద దేశాలతో క్రుశ్చేవ్ సాగించిన అతి స్నేహంవలన తూర్పు యూరోపియన్ కమ్యూనిస్టు దేశాలలో క్రమ శిక్షణ అనేటూ లేకుండా పోయి రుమేనియా పోలండు బల్గేరియా లాంటి దేశాలు రష్యాతో సమాన స్థాయిలో ఉండే ప్రయత్నం చెయ్యడమే కాక అమెరికా అప్పులకు ఎగబాకడం, ఆ విధంగా కమ్యూనిస్టు ఐక్యతకు భంగం కలిగించడం సఖక జాతీయ పద్ధతులలో కూడా కమ్యూనిస్టు వ్యవస్థకు అవరోధం కలిగే పద్ధతులు క్రుశ్చేవ్ పెట్టినాడని, ప్రధాన పరిణామం కన్నా— విద్యావసర సరకుల ఉత్పత్తి పెంచుతో వ్యాపారంలో పోట పద్ధతికి అవకాశం కలిగించినాడని, అధికారమును తన స్వంత బంధుపర్గానికి, తన ఇష్టుర్లైనవారికి లభికారములు, అప్పులు ఇప్పుకొనుటకు వినియోగించినాడని స్టాలిన్ వీర పూజత్వాన్ని అణచివేసి, సమిష్టి నాయకత్వం కావాలని ప్రారంభంలో తలపెట్టిన క్రుశ్చేవ్ తుదకు తన స్వీయ వీర పూజ పద్ధతిని ప్రవేశపెటి, కమ్యూనిజానికి అర్థశత్రువులైన వారిని పెగడుతూ, తోటి కమ్యూనిస్టు దేశాలపైన, నాయకులపైన దుష్ప్రచారం కట్టినాడని చెప్పబడుతూంటే, రష్యన్ పాలక వర్గంలో ఈ రాద్ధాంతం ఒక సంవత్సరం నుండి ప్రారంభమైందని విషయజ్ఞులకు తెలుసు.

కాని అధికార రీత్యా ఏ కారణముల వల్ల క్రుశ్చేవ్ పైదొగవలసి వచ్చింది తెలుసు కొనడం కొంత కాలం పట్టవచ్చు. కాని, ఎందుకతడు వెళ్లవలసి వచ్చిందోఊహించను ప్రవదా పత్రిక పథకం (ఈయంత్రిక రష్యన్ కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక) కొంత వరకు వస్తుంది. క్రుశ్చేవ్‌ను తొలగించను కారణములను వివరించుచూ ప్రావ్దా "గుర్రపుల పథకాలు, అవరి అనా నిర్ణయాలు, వాస్తవానికి సంబంధం లేని తొందరపాటు నిర్ణయాలు అర్థంపర్థం లేని పథకాల ప్రయోగం, ప్రతి సమస్యను స్వీయ పద్ధతులలో, సొంతపనుల లాభానికి వినియోగించడం" లాంటి మాటలు వాడారు. ఈ వివరణ అర్థం మేమిటో వారికే తెలియాలి. అంతే కాకుండా క్రుశ్చేవ్‌ను ఎందుకు తొలగించవలసి వచ్చిందో వివరించిన ప్రకటనలో "అంతర్జాతీయ రాజకీయాలలో సహజీవన సూత్రం చేత రాజకీయాలలో వాడ పట్టిని కొనసాగిస్తాము" అని చెప్పుకొన్నారు. కాపుగ రాజకీయ కారణములన్నా— నాయకత్వం కొరకు సహజంగా ఉత్పన్నమైన పోటా పోటీలు ఫలితంగా క్రుశ్చేవ్ పతనమైనాడని, క్రుశ్చేవ్‌ను తొలగించిన బృందం అంచనా ఇక్కడ ఇక్కడ నిలబడడం సాధ్యం కాదని, తిరిగి నాయకత్వంలో పూర్వులు తప్పనిసరిగా ప్రవేశములు పూహిస్తున్నారు.

అధికారం కొరకు జరిగే సంఘర్షణకు పాలసీ మార్పులకు అంత పెద్ద సంబంధం లన్ని సందర్భాలలో నూ ఉండనక్కర్లేదు. మొన్న క్రుశ్చేవ్ పట్లించిన నేడు కొసిగినే బ్రెజ్నేవ్‌లు ప్రకటిస్తున్న సహజీవన సూత్రం కొత్తదేమీ కాదు. సరిగదా స్టాలిన్ అనుసరించిన "ప్రపంచమంత ఏ విధ సమస్యా సోవియంల

శ్రీ

జి. సి. కొండయ్య
(ఎం. ఎల్. ఏ.)

చెయ్యడం సులభమవుతుందని, కాని, క్రుశ్చేవ్ చైనాతో తగవు పెంచి కమ్యూనిజానికే ప్రమాదం తెచ్చినాడని, కాపుగ రష్యన్ కమ్యూనిస్టు పార్టీలో అణగారి ఉండిన వ్యతిరేకత బట్టబైట అడి పడనానికి దారి తీసి ఉంటుందని ఈ క్రమములో వాదం. ఈ విషయములో ఎంత సత్యముస్థగో చూడవలసి ఉంది. కాని, రష్యన్ రాజకీయ సూత్రులు, ఆ మాటకొస్తే ఏ నియంత్రుత్వ అధికారంలోనైనా సూత్రులు సైనిక నాయకత్వ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటాయి. సిద్ధాంత రీత్యా చైనాతో వివాదం ఉంటే అది రహస్యంగా పరిష్కరించకూడదానికి సూత్రంగా, బహిరంగా కమ్యూనిస్టు పార్టీలు ప్రపంచ వ్యాప్తంగా దీని పరిష్కారానికి కారణం కావడం సహించరాని విషయమని, ప్రజ్ఞోంద మయిన సైనిక శక్తిగా పెంపొందడమే గాక అణు శక్తిని కూడా చైనా సంపాదించగలిగిన శక్తి ఉన్న చైనా రష్యాకు వ్యతిరేకంగా కత్తి కట్టితే కమ్యూనిజం ఏవిధంగా పుడుతుందనే బెంగ రష్యన్ సేనా నాయకులు ఆలోచించినారని ఈజిప్టులో నాజరుకు, ఇండియాకు తదితర తటస్థ దేశాలకు ఆర్థిక సాంకేతిక రక్షణ సహకారమును ప్రకటిస్తున్న క్రుశ్చేవ్ సిద్ధాంత విభేదాలున్నంతవరా తాను చైనాకు చెస్తున్న సర్వ సహాయమును రద్దు చెయ్యడం ఘోరమైనవిషయమని సేనానాయకులు అరు నెలల కిందటే క్రుశ్చేవ్‌కు చెప్పినని అతడు విడ పోగా డిసెంబరులో ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహా సభ అంటూ జరిపి, చైనాను కమ్యూనిస్టు కుటుంబంనుంచి వెలివెయ్యటానికి క్రుశ్చేవ్ పూనుకొన్నాడని దీని ఫలితంగా చైనా మరో కమ్యూనిస్టు ప్రపంచ సంస్థను ఏర్పరచటి విష పరిణామములు తప్పవు కాపున క్రుశ్చేవ్‌ను తొలగించి వేసినారని ఈ అభిజ్ఞుల అభిప్రాయం.

ఆరోగ్య కారణాల పేరుతో పైదొగమని క్రుశ్చేవ్‌కు ఎప్పుడో చెప్పినారని (క్రుశ్చేవ్ సంవత్సరంగా కేన్సర్‌తో బాధ పడుతున్నాడుట) కాని క్రుశ్చేవ్ ఆ సలహాను పాటించి చెయ్యక పోగా తన తప్పు పాలసీలను అనుసరించి జరపనుకు ప్రయత్నించడంతో మన్‌లోవ్ కాసిన్, బ్రెజ్నేవ్ ఏకమై వందకు పైగా ఉన్న రష్యన్ కేంద్ర కమిటీ సభ్యులను అతి రహస్యంగా కలుసుకొని క్రుశ్చేవ్ ఉదాసీనమునకు: ప్లాను వేశారు. విషయం తుదకంతా సైన్యం, రహస్య రక్షణ శాఖ, ప్రధానత సహిస్తాయి. ప్రపంచ వ్యాపితంగా రష్యన్ దౌత్య కార్యాలయాలకు: బాధ్యత వహించి పని చెస్తున్న కేంద్రకమిటీ సభ్యులను దుబాసీ అనుకలనుకునారట. ఉదాహరణకు: ఢిల్లీ దౌత్య కార్యాలయ అంబాసిడర్ బసోడికోవ్ కేంద్ర కమిటీ సభ్యుడు. ఇతడిని వారం రోజులకు ముందే పిలిపించుకున్నారట. ఈ కాలంలో క్రుశ్చేవ్ మాస్కోలో లేడు. నల్ల సముద్రపు ఒడ్డున ఎచ్చటో విశ్రాంతిలో ఉండినాడు. క్రుశ్చేవ్‌ను పదవినుండి తొలగించుటకు కమిటీలో పిలిపించుకున్నారట. ఈ కాలంలో క్రుశ్చేవ్ మాస్కోలో లేడు. నల్ల సముద్రపు ఒడ్డున ఎచ్చటో విశ్రాంతిలో ఉండినాడు. క్రుశ్చేవ్‌ను పదవినుండి తొలగించుటకు కమిటీలో ఏకగ్రీవ నిర్ణయం అయి పోయిన తర్వాత సమావేశం జరుగుతుందని దానికి రమ్మని టెలిఫోన్ చెశారు. కాని తన అనుమతి లేకుండా సమావేశం జరపడానికి మీరెవరని రానని అతడనడం, తర్వాత రక్షణ శాఖ వారు వెళ్లి నిర్బంధంగా సమావేశానికి తీసుకవచ్చారని వార్తలు వచ్చాయి. సమావేశంలో తన విధానములు సమర్థించుకొంటూ మాట్లాడి వోటుకు పెట్టమని కోరడం, తన వాదానికి తన పక్షం తప్ప, పైకి లేచిన చెయ్యి మరొకటి లేక పోవడం చూచి విస్తు పోయిన క్రుశ్చేవ్ అంతటితో సూరుకోక తన అభిప్రాయములు అడ్డు చేసి పార్టీ సభ్యులకు పంపి చర్చించే అవకాశం కావాలని కోరినాడని— కాపున రహస్యంగా ఒకచోటపుంచివేసినారని తెలుస్తూంది.

తానేదో పిరపాటు పడ్డానని చెప్పి వుద్ధాన్నంగా పెన్షన్ తీసుకొని ప్రశాంతంగా ప్రజాక్షేమమా— లేక అతడిని ఎదిరించిన వారికి ఏ రీతి పట్టించో ఇప్పుడా గతిని అతడనుభవించడమో అప్పు తిరిగి క్రుశ్చేవ్ అధికారమునకు వచ్చి ప్రత్యేక ఉదయించదు. క్రుశ్చేవ్ పదవి భ్రష్టత జరిగేందుకు ఒక రోజు ముందునుండి అతడి బొమ్మలు వ్రాసిన పుస్తకాలు వగైరా అదృశ్యమై పోయాయి. భారతదేశంలో సోవియట్ రోత్య కార్యాలయం ఈ సమయ క్రుశ్చేవ్ పుస్తకాలను విపరీతంగా ఉచితంగా పంచాలు. భారత కమ్యూనిస్టు పార్టీ మిలవాద వర్గ పుస్తకాలు క్రుశ్చేవ్ పుస్తకాలు మిగిలివుంటే దాచివెయ్యక తప్పదు.

ఈ పరిణామం వలన ప్రపంచ రాజకీయాలలో ఏమీ మార్పు రానందునేదీ ప్రధాన సమస్య. క్రుశ్చేవ్ పతనం తర్వాత చైనా ఒక ప్రకటన చేస్తూ "రష్యాతో పరిహరించ్చ వివాదములు సంభాషణలతో పరిష్కరించుకొంటాము." అన్నారు. కొత్త నాయకత్వాన్ని అభినందించుతూ చైనా విడుదల చేసిన ప్రకటనను రష్యన్ పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. రెండవ వైపు రష్యా అధికారమును చేపట్టిన కాసిగిన్, బ్రెజ్నేవ్ ద్వయం చేసిన ప్రకటనలో "రష్యా విశ్వవ్యాపిత అణుపరీక్షల నిషేధించను కృషి చెస్తుంది (ఇది చైనా వాదం. రష్యన్ కొత్త పాలకులు దీనిని ఒప్పుకున్నారన్న మాట.) చైనాతో మాకు అభిప్రాయభేదాలుండవచ్చు. కాని వాటిని కమ్యూనిస్టు అన్నైక్యతకు దారి తీసేట్లు చూడడం. ప్రపంచ కమ్యూనిస్టు, సమావేశం బహుతకొరకు పిలుస్తున్నాము" (ఇది కూడా చైనా వాదమే. దీన్ని గుర్తించవా రష్య మాట) చైనా ప్రస్తుత అణు బాంబును రష్యా ఖండించ లేదు. సరికదా రష్యన్ పత్రికలు ప్రముఖంగా ఆ వార్తను ప్రచురించాయి. కాపున అంతర్గతంగా ఏ విధంగా చేపట్టినా అంతర్జాతీయ వ్యవహారములలో చైనాతో సంప్రదించి స్నేహమును పునరుద్ధరించుకొనుటకు ప్రయత్నం జరుగుతుంది. చైనా — రష్యాలు ఒకటి కాగలిగితే చిన్న కమ్యూనిస్టు దేశాల స్వేచ్ఛా నాటకం ఆగి, తిరిగి అవి ఉపగ్రహములుగా ఉండక తప్పదు. చైనా రష్యాల మధ్యన దత్యత అంటే అర్థం రష్యా—చైనాలు రెండూ తమ ధోరణులు సర్దుబాటు చెసుకొనక తప్పదు. రెండూ కలిసి అమెరికా—దాని మిత్ర రాజ్యములపై కరుకుగా వ్యవహారించ తప్పదు.

కడప జిల్లా

—విద్యుచ్ఛక్తి నీటిపారుదల పథకాలు

కడప జిల్లాలో ఆహార సమస్య రోజు రోజుకు విషమిస్తున్నది. క్రింది, మధ్య తరగతి ప్రజలు చాలా కష్టపడుతున్నారు.

స్వరాజ్యము వచ్చినప్పటినుండి ప్రభుత్వము అన్ని రంగాలలోను ఎంతో అభ్యుదయాన్ని సాధించక పోలేదు. ప్రభుత్వము ఎన్ని నదుపాయములు చేసినా ఆహార కొరతతోపాటు ఇతర వస్తువుల ధరలు మితిమీరి పెరుగుచున్నవి. కాపున ప్రభుత్వము వ్యవసాయోత్పత్తికి సాధనములగు విద్యుచ్ఛక్తి సరఫరా నీటి పారుదల సౌకర్యాలను కల్పించే కార్యక్రమాన్ని చేబట్టడము అవసరం. ఈ విషయంలో ప్రభుత్వము కృషి చేయుచునే ఉన్నవి కాని సాంకేతిక ప్రతిబంధకములవలన చాలా విలంబన జరుగుచున్నది.

(1) విద్యుచ్ఛక్తి సరఫరా :— ఏలాటి జలాధారములు పారుదల లేని, బావుల ఆధారం గల ప్రాంతాలలోని గ్రామాలకు సత్వరంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం. ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా విషయమై పరిశీలన జరిపి అంచనాలు కూడా తయారు చేయడం జరిగినది. విద్యుచ్ఛక్తి అవసరమున్న అన్ని గ్రామాల విషయమై త్వరగా పరిశీలనలు జరిపి, అంచనాలు తయారు చేయించడం.

(2) పంపింగ్ స్కీములు:— ఎల్లలో పెన్నా నది, కుముద్వతి, పాపాగ్ని, సగిలేరు, లీగలేరు, గుండాలేరు, గుండ్లమోదలగు నదులలో గుండాలున్న పల్లపు ప్రాంతాలలో పంపింగ్ పథకములు అమలు జరపడం ద్వారా నీటిని పైకి తోడి, నదులకిరువైపుల ఉన్న సారవంతమైన భూమి పారించు సదుపాయములు కల్పించాలి. అలా చేసిన అక్కడి రైతులు కష్టించి పంటలు పండించి ఆర్థికాభివృద్ధికి తోడ్పడడమే కాక ప్రభుత్వం విధించే పన్నులను సంతోషంగా చెల్లింతురు.

జలాధారాలు ఇదివరలో ఎంతో కాలము నుండి చిన్న తరగతి మధ్య తరగతి జలాధారాలను గురించి ప్రభుత్వపు పరిశీలనలో ఉన్న ప్రాజెక్టులను సత్వరంగా అమలు జరిపించాలి.

రాజంపేట తాలూకా లాగరుపేట ప్రాజెక్టు పులివెందుల తాలూకా లుంగభద్ర నీరు పారదల కాల్వ, కడప తాలూకా పెదదొనపర్తి పల్లి చెరువు, రాయచోటి తాలూకాలో అంచనాలు తయారై ప్రధాన ఇంజనీరు, పరిశోధనలో ఉన్న స్కీములు, సిద్ధోటం తాలూకా నందిపల్లి ప్రాజెక్టు, తంబళ్ల గాందిచెరువు, పుల్లిమడుగు చెరువు, బద్వేలి తాలూకా సగిలేరు ప్రాజెక్టు పడమటి కాల్వ తీసి, నదురు నీరు పుడేరు ప్ర

భారత-బ్రిటిష్ మైత్రి సహకారంలో నవశకం

ప్రధాని శాస్త్రి తలపెట్టిన లండన్ యాత్రపై బ్రిటన్‌లో అభిజ్ఞుల భావం

లండన్, నవం 8: ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి జరుపనున్న లండన్‌యాత్ర వల్ల, భారత-బ్రిటిష్‌మైత్రి, సహకారంలో ఒక నూతనశకం ప్రారంభం కాగలదని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ విల్సన్ ప్రభుత్వం ఏర్పాటైన "మొదటి వందరోజులలోనే" ఈ యాత్ర శ్రీ విల్సన్ స్వయంగా పంపిన ఆహ్వానం పై జరగటం, బ్రిటిష్ నూతన ప్రధాని ప్రపంచ నాయకులలో మరెవరినీ కలుసుకోక మునుపే శాస్త్రి-విల్సన్ సమావేశం ఏర్పాటుకావటం గమనార్హమని వీరు అంటున్నారు.

బ్రిటిషు ఎన్నికలలో లేబర్‌పార్టీ విజయం సాధించిన వెనువెంటనే తమను కలుసుకున్న భారతప్రభుత్వ రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీద్వారాను, భారత దేశంలోని బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్‌గోర్ బూత్‌ద్వారాను శ్రీ విల్సన్ శ్రీ శాస్త్రికి ఆహ్వానం అందజేశారు.

ఉభయదేశాలు ప్రధానమంత్రులు కలుసుకున్నప్పుడు, ప్రపంచ పరిస్థితిని వారు స్థూలంగా పరిశీలిస్తారని అభిజ్ఞులు భావిస్తున్నారు. బ్రిటన్ ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించటంలో శ్రీ విల్సన్ భారత దేశం సహాయం అర్థించవచ్చునని, అందుకు ప్రతిగా ఆయన భారతదేశానికి తమకు వీలైన సహాయం చేయడానికి సంసిద్ధత వెల్లడించవచ్చునని అనుకుంటున్నారు. సమిలితోనూ, వెలువల భారతదేశం సంపాదించిన ప్రతిష్ఠ, పలుకుబడివల్ల బ్రిటన్‌కూడా ప్రయోజనం పొందిందన్న భావం లేబర్ ప్రభుత్వానికి కలదనీ, ఈ భావం కన్సర్వేటివ్‌కు లేదనీ చెబుతున్నారు. అందువల్ల సమిలితోనూ, ఆఫ్రికా వ్యవహారాలలోనూ భారత-బ్రిటిష్ సహకారానికి నూతనాధ్యాయం ప్రారంభం కానున్నదని ముందే ఒక నిర్ణయానికి వచ్చారు.

ఈ పర్యటన సందర్భంగా శ్రీ శాస్త్రికి ఘనమైన స్వాగతం లభించగలదనీ, శ్రీ విల్సన్ వచ్చేపుడు ప్రారంభంలో భారతదేశం సందర్శించవచ్చునని కూడా అభిజ్ఞులు అనుకుంటున్నారు.

అంతర్జాతీయ వ్యవహారాలు

దుర్గాపూర్ సమావేశంలో రహస్యచర్చకు విజ్ఞప్తి

నెహ్రూనగర్ (గుంటూరు), నవంబరు 8: వచ్చే జనవరిలో దుర్గాపూర్‌లో జరుగనున్న కాంగ్రెసు మహాసభ సందర్భంలో. అంతర్జాతీయ వ్యవహారాలపై రహస్యచర్చకు ఒక రోజును కేటాయించాలని 140 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజును కోరారు.

శ్రీ కామరాజుకు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో-ముఖ్యమైన విషయం పై, ముఖ్యంగా చైనా అణ్వస్త్రపు సవాలుపై సంపూర్ణమైన, నిర్మొహమాటమైన చర్చ జరుగలేదని, సమావేశము వ్యవహారజ్ఞతను గుణంగా జరుగలేదని తాము భావిస్తున్నామని పై 140 మంది సభ్యులు పేర్కొన్నారు.

విజ్ఞాపనపత్రంలో శ్రీయుతులు కె. డి. మాలవియ. ఎస్. ఎన్. మిశ్రా, ఎం. ఎస్. గురుపాదస్వామి, పి. ఆర్. చక్రవర్తి, కేంద్ర పునరావాసశాఖమంత్రి శ్రీ మహావీర్ త్యాగి గార్లు సంతకాలుచేశారు.

భార్మూం, నవం 8: సుడాన్ పై సైనికాధికారులు ఏడుగురిని అరెస్టు చేశారు. వీరిలో మాజీ కార్మిక కమీషనరు లెఫ్టినెంట్ కర్నల్ మహమద్ అబ్దుల్ పాలీం ఒకరు. ఈయన ఈజిప్టులో సైనిక శిక్షణ పొందినవాడు.

జపాన్ కొత్త ప్రధాని

ఐసాకుసాటో ఎన్నిక

టోక్యో, నవంబరు 9: జపాన్ పార్లమెంటు నేడు ప్రత్యేక సమావేశాన్ని జరిపి శ్రీ ఐసాకు సాటో (63) ను జపాన్ కొత్త ప్రధానిగా ఎన్నుకున్నది.

మొదట లిబరల్ డెమోక్రాటిక్‌పార్టీ ఆయనను పార్టీ అధ్యక్షునిగా వోటు ఓటుతో ఎన్నుకుంది. దానితో శ్రీ సాటో ప్రధానిగా ఎన్నికకావటం ఖాయమైంది.

జపాన్ పార్లమెంటులోని లిబరల్ డెమోక్రాటిక్ పార్టీసభ్యులు ఆయనను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకుని అంతకుముందు పార్టీ నాయకత్వంచేసిన ఎన్నికను ఖరారుచేశారు.

ఇంతకుముందు ప్రధానిగా ఉన్న శ్రీ హయాటో ఇకేడా అనారోగ్యంవల్ల రాజీనామా యిచ్చారు.

శ్రీ సాటో రేపు తమ మంత్రివర్గం సభ్యులపేర్లను ప్రకటించవచ్చు ననుకుంటున్నారు.

అన్న మాదిరిగా తానుకూడా ప్రధానిపదవిని అలంకరించి శ్రీ సాటో జపాన్ డెమోక్రాటిక్‌పార్టీ రాజకీయాల్లో-బహుశా ప్రపంచంలోనే కావచ్చును- అద్భుతమైన రికార్డును నెలకొల్పారు. శ్రీ సాటో అన్న శ్రీ నోబూసుకేకిషి 1956 నుండి 1960వరకు జపాన్ ప్రధానిగా పనిచేశారు. ఆయన తర్వాత శ్రీ ఇకేడా వచ్చారు.

శ్రీ సాటో పాశ్చాత్యరాజ్యాలతో అమెరికాతోసహా-జపాన్‌కు సన్నిహిత సంబంధాలను నిలబెడతారని భావిస్తున్నారు.

ఇదివరలో ఆయన శ్రీ ఇకేడా విదేశాంగ విధానానికి 'వెన్నెముక'లేదని విమర్శించారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ముఖ్యంగా ఆసియా వ్యవహారాల్లో ఆయన ఎక్కువ స్వతంత్రంగా వ్యవహరించవచ్చునని తురుకైన వంధము త్రొక్కవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

720 తులాల బంగారం

కష్టమ్సు అధికారులవశం

బొంబాయి,నవంబరు 9: ఒక ఐ. ఏ. సి. విమానంలో హైదరాబాదుకు ప్రయాణం చేస్తున్న ఒక వ్యక్తివద్ద నిన్న శాంతాక్రజ్ విమానాశ్రయంలో కష్టమ్సు అధికారులు 720 తులాల బంగారం పట్టుకున్నారు. ఈ బంగారం విలువ లక్షరూపాయలకు పైబడి వుండవచ్చునని భావించబడు తున్నది.

ఈ బంగారం ఒక "పేపర్ జాకెట్" లో దాచబడివున్నట్లు అధికారులు చెబుతున్నారు.

అధికారులు ఆ ప్రయాణీకుణ్ణి, ఇంకో వ్యక్తిని కూడా నిల్చి అరెస్టుచేశారు.

కష్టమ్సు అధికారులు నగరంలో ఒక ఇంటిపై దాడిచేసి రు 160,000 లు విలువగల భారత్ కరెన్సీ వశపరచుకున్నారు.

కలకత్తా, నవం 8: అఖిల భారత అతివాద కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం పొలిట్ బూరో కార్యదర్శిగా శ్రీ పి. సుందరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

ఈ పోలిట్ బూరోలో మొత్తం 9 మంది సభ్యులు వున్నారు. వారు: శ్రీయుతులు-బసవ పున్నయ్య, నంబూద్రిపాద్, ఏ. కే. గోపాలన్, పి. రామమూర్తి, జ్యోతిబాసు, ప్రమోద్‌దాస్ గుప్త, హరికృష్ణకోణర్, హర్‌కిషన్‌సింగ్ సుర్జిత్, బి. టి. రణదివే. పి. సుందరయ్య.

నెహ్రూనగర్ సభావేదికపై శ్రీ కృష్ణమీనన్‌తో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ముచ్చటిస్తున్నదృశ్యం.

భూమిశిస్తు, తక్కావీ బుణాలు చెల్లించనిదే పైరు కోయరాదు

--డిప్యూటీ కలెక్టరు ఉత్తర్వు

బందరు, నవంబరు 9: భూమిశిస్తు, తక్కావీ బుణాల తాలూకు బాకీలు చెల్లించి, అచ్చు రశీదులు పొందనిదే పంటకోత చేయరాదంటూ డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. నారాయణరావు ఉత్తర్వులు పంపినట్లు తెలుస్తున్నది.

బందరు తాలూకాలో పై రెండు రకాల బాకీలక్రింద రావలసిన మొత్తం రు. 10 లక్షల వసూలుకు డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. నారాయణరావు ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ఇందుకుగాను పైరు పాలాలను జప్తు చేసినందున, పై విధమైన ఉత్తర్వులను ఆయన ఇంపీనట్లు తెలుస్తున్నది.

బాకీల జాబితాలు గ్రామపంచాయతీలవద్ద, గ్రామాధికారుల కార్యాలయాలవద్ద బహిరంగముగా తగిలించబడినట్లు కూడా తెలుస్తున్నది.

పై ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకోబడుతుందని కూడా డిప్యూటీ కలెక్టరు తమ ఉత్తర్వులో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

సమాజవికాసం అభివృద్ధి పరిశీలన

సమితుల అధ్యక్షులసభ ఏర్పాటుకు శ్రీ డేసంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవం 9: ఆంధ్రప్రదేశ్ రాజధాని సమీపంలో జనవరిలో కొత్తగా ఎన్నికైన 321 పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశం ఏర్పాటుచేసి, సమాజవికాసాభివృద్ధి పరిశీలన చేయనున్నామని కేంద్ర ప్రభుత్వ సమాజవికాసశాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే యివ్వాళ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

శ్రీ డే యివ్వాళ సచివాలయంలో ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం. అనంతరామన్, పరిశ్రమల కార్యదర్శి శ్రీ వి. కె. రావు, పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావు, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఏ. అబ్బాసీ, పంచాయతీరాజ్య కార్యదర్శి శ్రీకృష్ణస్వామి అయ్యంగారు, ప్రణాళికాశాఖ ఉపకార్యదర్శి శ్రీ బి. కె. రావు ప్రభృతులు, శాఖాధిపతులతోను తృతీయ ప్రణాళికలో సాధించిన అభివృద్ధినిగూర్చి శ్రీ డే పరిశీలనచేశారు.

శ్రీ డే త్వరలో ఉభయగోదావరిజిల్లాలు, విశాఖలలో పర్యటన చేస్తారు. శనిసాయంత్రం ఆయన బొంబాయి వెడుతున్నారు.

సికింద్రాబాద్‌లో పురమందిరం

కార్పరేషన్‌చే రు 4 లక్షలు ఏర్పాటు

హైదరాబాద్, నవంబరు 8: సికింద్రాబాద్‌లో పురమందిరం నిర్మాణానికి మునిసిపల్ కార్పరేషన్ బడ్జెట్‌లో రు 4 లక్షలు ఏర్పాటు చేశారు.

ఈ పురమందిరంలో బహిరంగ సభలకు, వైజ్ఞానిక కార్యక్రమాలకు వీలుగా ఒక ఆడిటోరియంకూడా ఉంటుంది. హైదరాబాద్‌కు విచ్చేసే ప్రముఖులను సన్మానించుటకుకూడా ఈ మందిరమును ఉపయోగించు కోవచ్చు. రు 5 వేల బహుమతితో పురమందిరమునకు నమూనాలను ఆహ్వానించారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పరేషన్

హైదరాబాద్, నవంబరు 9: ప్రభుత్వము ఈ క్రిందివారిని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పరేషన్ డైరెక్టర్లుగా నియమించింది.

పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి. కె. రావు, (డిప్యూటీ చైర్మన్) ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీయుం. ఏ. అబ్బాసీ, పరిశ్రమల డైరెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి, శ్రీ మద్ది సుదర్శనం, శ్రీ ఎస్. రామాచార్, శ్రీ రాజా రామేశ్వరరావు, శ్రీ డి. సి. కొఠారి, శ్రీ భానుప్రసాద్. డాక్టర్ జి. ఎస్. సింఘులు డైరెక్టర్లుగా వుంటారు.

హైదరాబాద్ జిల్లా యన్. జి. ఓల సంఘం

హైదరాబాద్, నవంబర్ 8: హైదరాబాద్ జిల్లా సివిల్ నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశము నవంబర్ 6 న శ్రీ బి. కె. రావు అధ్యక్షతన జరిగింది. శ్రీ ఆర్. ఎల్. యన్. జగదీశ్వరరావు అధ్యక్షుడుగాను, శ్రీ జి. కృష్ణారావు ఉపాధ్యక్షులుగాను ఎన్నికైనారు. శ్రీ బి. కె. రావును ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ కె. రాంరెడ్డిని సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ ఎస్. యల్. యన్. వారిని కోశాధికారిగాను ఎన్నుకున్నారు.

అ. భా. జాతీయ కార్మిక కాంగ్రెసు

హైదరాబాద్, నవంబరు 9: అఖిలభారత జాతీయ కార్మిక కాంగ్రెసు మహాసభ డిసెంబరు 27 న హైదరాబాద్‌లో జరుగుతుంది. భారత ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ మహాసభకు ప్రారంభోత్సవము చేస్తారు. కేంద్రకార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రసంగిస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈ సభలో పాల్గొంటారు.

అపరాధులు శిక్ష తప్పించుకోలేరు

అవినీతి నిర్మూలన గోష్ఠిలో గుల్జారిలాల్ నందా ఉద్ఘాటన

గుంటూరు, నవంబర్ 8: అపరాధు లెవ్వరూ శిక్షను తప్పించుకో జాలరనీ, ఈ విషయంలో ప్రజలెట్టి అనుమానం పెట్టుకోనక్కరలేదనీ దేశీయ వ్యవహారాల మంత్రి గుల్జారీలాల్ నందా నేడిచ్చట ఉద్ఘాటించారు.

దక్షిణ రైల్వే సిబ్బంది సంఘం సాంవత్సరికోత్సవం సందర్భంలో ఏర్పాటైన 'అవినీతి నిర్మూలన' గోష్ఠిని శ్రీ నందా ప్రారంభించారు. సదాచారసమితిని ప్రారంభించింది ప్రజల ఆత్మలనేకాక, దేహాలనుకూడా కాపాడటానికే.అవినీతి అనేది ప్రజల పైన్నార్నాన్ని, శీలాన్నీ, శక్తినీకూడా తినివేస్తుంది. దేశ సౌభాగ్యానికి అది ఎంతో హానికరం. కాబట్టి అవినీతిని నిర్మూలించాలి. అది వ్యక్తులవల్ల అయేదికాదు. ఈ సిబ్బంది సంఘాలవంటివి పూనుకొంటే ఎంతో కృషిచేయవచ్చు.

అపరాధులు శిక్షపడకుండా తప్పించుకొంటున్నారనే భావం ప్రజలు పెట్టుకోనక్కర్లేదు. ప్రభుత్వానికి తగిన బలంవుంది. ఎంతటివారి పైనైనా అవసరమైతే తీవ్రచర్య తీసుకొంటుంది. అక్రమనిల్వలు, దొంగవ్యాపారసి నిరోధించటం కార్మికులకు సాధ్యమేనని నా విశ్వాసం అని శ్రీ నందా అన్నారు.

పాటిల్ ప్రసంగం

రైల్వేలమంత్రి ఎస్. కె. పాటిల్ ప్రమాదాల నివారణకు సంబంధించిన గోష్ఠిని ప్రారంభిస్తూ రైల్వేలలో వివిధ స్థాయిలలో ప్రమాదాల నివారణ జరుగుతున్న కృషిని పేర్కొన్నారు.

విజిలెన్స్ కంట్రోలు ప్రక్రియ, ఆటోమాటిక్ ట్రెయిన్ కంట్రోలు ముందు మూడు స్టేషన్లలో పెట్టి చూడనున్నట్లు చెప్పారు.

కీరపండరీ పురంలో బ్రహ్మోత్సవాలు

మద్రాస్, నవంబర్ 9: కృష్ణాజిల్లా, చిలకలపూడి కీరపండరీ క్షేత్రములో నవంబరు 15 నుంచి 19 వరకు శ్రీ పాండురంగస్వామి వుత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భమున భజనలు, హరికథాకాలక్షేపములు, శ్రీ ఆంజనేయస్వామివారికి కుంకుమపూజలు జరుగుతాయి. 15 వ తేదీ ఉదయం శ్రీ విఠల్ కోటిపూజ సాయంత్రం ఆంబారీ వుత్సవము 16 న బ్రహ్మోత్సవము 17 న పారణ, 18 న అఖండభజనలు సహస్ర దీపారాధన, 19 వ తేదీ పూర్ణిమనాడు సముద్రస్నానము గోపాలకాల మహోత్సవములు జరుగుతాయి.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రు50 కోట్లు

నాల్గవ ప్రణాళికలో కేటాయించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, నవంబర్ 9:

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రప్రభుత్వం పరిశ్రమల వికాసానికి దాదాపు రు 50 కోట్లు వెచ్చించే అవకాశం ఉన్నదని, ప్రయివేటురంగంలో ఎంత పెట్టుబడి వస్తుందో చెప్పలేమని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఇక్కడ అన్నారు.

ఈ రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలను ఆకర్షించడానికి వారికి ఎట్టి సౌకర్యాలు చెయ్యాలో ప్రభుత్వం ఆలోచిస్తోందని ఆయన అన్నారు.

విశాఖలో రసాయనిక పరికరాల కర్మాగారం కేంద్రప్రభుత్వం స్థాపించే విషయమై కేంద్రప్రభుత్వ ప్రతినిధి నేడో, రేపో విశాఖపట్నం వస్తున్నారని చెప్పారు.

తుత్తునాగం కరిగించే కర్మాగారాన్ని స్థాపించే విషయంలో మొదటినెల కొందరు ప్రవీణులు విశాఖపట్టణాన్ని చూశాక గోవా, కలకత్తాకూడా చూచారని, విశాఖకు మంచి అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నామని చెప్పారు.

కేబుల్ ఫ్యాక్టరీ స్థాపన విషయంకూడా ముద్రాసు, ఆంధ్రలమధ్య కేంద్రం పరిశీలన చేస్తోందని అన్నారు.

వివిధ శాఖలకు రాష్ట్రప్రభుత్వం సలహా సంఘాలు ఏర్పరచినదని అన్నారు.

తూర్పుపాక్ కాందిశీకుల ఆస్తి మదింపు

ఎ. ఐ. సి. సి. కి సంజీవరెడ్డి హామీ

నెహ్రూనగర్, నవంబర్ 9: తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు విడిచివచ్చిన ఆస్తిపాస్తులను మదింపుచేసి, వారికి నష్టపరిహారం ఇచ్చేలా సమస్యపై ఉభయదేశాల దేశీయాంగ మంత్రుల సమావేశంలో చర్చించటం బరుగుతుందని కేంద్ర ప్రభుత్వ ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి నేడు ఇక్కడ అఖిలభారత కాంగ్రెసు సంఘానికి హామీ ఇచ్చారు.

దేశీయాంగమంత్రుల సమావేశానంతరం ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ సమావేశమైనప్పుడుకూడా ఈ సమస్యను చర్చించవచ్చునని ఆయన తెల్పారు.

తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు విడిచివచ్చిన ఆస్తిపాస్తుల సమస్యపై భారత ప్రభుత్వం, పాకిస్తాన్ ప్రభుత్వంతో మంతనాలు జరపాలని కోరుతూ శ్రీ పి. ఆర్. చక్రవర్తి (బీహార్) ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

తదుపరి ఆయన తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు:

కాందిశీకుల పునరావాసం సమస్యలను తెలుసుకునేందుకు కాంగ్రెసు అధ్యక్షుడు, ఏడుగురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలని కూడా సూచించబడింది.

ఈ దశలో, ముఖ్యంగా ఉభయదేశాల దేశీయాంగమంత్రుల సమావేశం జరిగే అవకాశం దృష్ట్యా సంఘాన్ని వేయటం అనవసరమనీ, అంతగా అవసరమైతే, మరోకప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు తమకుతామై అవసరమైన చర్య తీసుకుంటానికూడా శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

విజ్ఞప్తిపత్రం

నెహ్రూనగర్, నవంబర్ 9: అఖిలభారత తపాలా ఉద్యోగుల సమాఖ్య తాలూకు ఆంధ్రా సర్కిల్ మూడవసారగతి ఉద్యోగుల ప్రతినిధులు నేడిక్కడ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని ఆయనకు ఎక్స్ట్రా డిపార్టుమెంటు ఉద్యోగుల కోర్కెలను గురించి ఒక విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు.

శ్రీ శాస్త్రిని కలుసుకొన్న ప్రతినిధులు శ్రీ పి. పురుషోత్తమరాజు, శ్రీ ఎం. భాదర్ పాష్పెన్, శ్రీ ఎస్ వర్మ.

ఎర్రకాల్వ ప్రాజక్టు

డాక్టర్ కె. యల్. రావు తనిఖీ

హైదరాబాద్, నవంబరు 9: కేంద్ర నీటిపారుదల, ఎడ్యుచ్ఛక్తి శాఖలమంత్రి డాక్టర్ కె. యల్. రావు రేపు, ఎల్లుండి తమ్మిలేరు ఎర్రకాలవ ప్రాజక్టుస్థలాలను చూస్తారు.

రాష్ట్రంలో తమ్మిలేరు ఎర్రకాలవ వరదల వల్ల ప్రతిఏటా అనేకవేల యకరాలలో పంట పాడై పోతున్నది. అందువల్ల ఈ రెండు ప్రాజక్టులను వరదనిరోధక వధకాలక్రింద నిర్మాణము చేయడానికి రాష్ట్రప్రభుత్వము చర్యలు తీసుకుంటోంది. వాస్తవానికి తమ్మిలేరును కొంతవరకు తీసుకొని నిర్మాణముచేసి మధ్యలోనే వదిలిపెట్టింది. ఇప్పుడు ఈ రెండు ప్రాజక్టుల అవసరాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించాయి.

రాష్ట్ర నీటిపారుదల ఛీఫ్ ఇంజినీరు శ్రీ పి. టి. మల్లారెడ్డి కేంద్రమంత్రి పర్యటనలో పాల్గొనేందుకు ఇచాట ఇక్కడనుండి విజయవాడ వెడుతున్నారు. ఆయన తిలిగి 13 వ తేదీ హైదరాబాద్ వస్తారు.

కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 10: కేంద్ర కార్మికశాఖమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవ్వాళ గుంటూరునుండి హైదరాబాదు వచ్చారు.

కె. రఘురామయ్య

హైదరాబాదు, నవంబరు 9: కేంద్ర సప్లయీలు, సాంకేతికాభివృద్ధిశాఖల మంత్రి శ్రీ కె. రఘురామయ్య నవంబరు 13వ తేదీన మద్రాసునుండి విమానంలో హైదరాబాదు కొస్తారు. మర్నాడు విమానంలో బయల్దేరి బొంబాయి వెళ్తారు. హైదరాబాదులో ఉన్న సమయంలో ఆయన 'లేక్‌వ్యూ' అతిథిభవనంలో బసచేస్తారు.

కాలానికి తగిన రకాలు

బ్లాంకెట్, సాటిన్ అంచు రు. పై
ఫుల్ ఫినిష్ 54" × 90"... 17-50
'ఇటాలియన్' రగ్ చెక్డ్ పూర్తి
వున్ని 54" × 84" ... 18-75
'రామన్' రగ్ చెక్డ్ పూర్తి
వున్ని 54" × 90" ... 26-50
'రేమండ్'రగ్ చెక్డ్ పూర్తి
వున్ని 54" × 90" ... 31-50
'సిమ్లా' రగ్ చెక్డ్ పూర్తి
వున్ని 54" × 90" ... 39-50
ధారివాల్ కింగ్ చెక్డ్ పూర్తి
వున్ని 54" × 90" ... 56-50
కాశ్మీర్ షాల్ కలర్ ఫుల్
ఫినిష్ 30" × 72" ... 9-00
బిన్నీ ఫుల్ షాల్స్ తెలుపు,
రంగులు 30" × 72" ... 16-00
కాశ్మీరీ షాల్ కలర్ పూర్తి
వున్ని 36" × 72" ... 16-87
కాశ్మీరీ షాల్ కలర్ ఫుల్
ఫినిష్ 50" × 100" ... 17-25
లేడీ షాల్ కలర్ ఫుల్‌ఫినిష్ ఎం
బ్రాయిడరీతది 40" × 80" 17-25
కాశ్మీరీ షాల్ కలర్ పూర్తి
వున్ని 50" × 100" ... 36-75

ఇంకా అనేక రకములు వచ్చాయి...

ఇండియా సిల్క్ హౌస్

(పర్షియింగ్ డిపార్టుమెంట్ : మేడమీద)
192, మౌంట్‌రోడ్, మద్రాసు-2.
పర్షియింగ్‌డిపార్టుమెంట్ ఫోన్: 81299

స్కూలు బృందగానములో పాడాలి—కాని సుశీలకు జలుబుచేసింది!

నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సారిడన్ త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా పనిచేస్తుంది. జలుబు, తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, జ్వర చిహ్నములకు సారిడన్ వేసుకోండి. పెద్దవారికి ఒక బిళ్ల పూర్తిగైన మోతాదు; పిల్లలకు ½ నుండి ¼ బిళ్లవరకు చాలును.

సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, నేదదేర్చును, నవోత్సాహమును కలిగించును

ఒకే సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ధరీదు 18 పైసలు

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

IWT VT 1850

విజయవాడ రైలుస్టేషనువద్ద కొంతపై గాంధిస్థూపం సమూనా

వోస్కోడ్‌లో రష్యన్ వ్యోమ యాత్రికుల అనుభవాలు

మాస్కో, నవంబరు 9

రష్యా ముగ్గురు మనుష్యులతో ప్రయోగించిన "వోస్కోడ్" వ్యోమనౌకలో తమ అనుభవాలను గురించి ఆ యాత్రికులు ప్రావ్దాలో ఒక వ్యాసం వ్రాశారు.

ఆ వ్యోమనౌక అంతరిక్షంలో పోతున్నప్పుడు తాము అందులో తమ గదిలో తేలియాడినట్టు వారు ఈ వ్యాసంలో పేర్కొన్నారు.

పూర్వం ఇటువంటి వ్యోమనౌకలు ప్రయాణంచేసిన రష్యన్ వ్యోమయాత్రికులను 'బెల్టు'లతో 'సీట్ల'కు కట్టివుంచారు. అంతరిక్షంలో యాత్ర జరుగుతున్నంతకాలం వారు అట్లాగే కట్టబడి వున్నారు.

ఈ వ్యోమయాత్రికులు ముగ్గురు — శ్రీయుతులు వ్లాడిమీర్ కొమరోవ్, కాన్‌స్టాంటిన్ ఫియోక్టిస్టోవ్, బోరిస్ ఎగోరోవ్‌లు కలసి ఈ వ్యాసం వ్రాశారు. తాము అంతరిక్షంలో వున్న 24గంటలలోను "భారరహిత స్థితి"ని గురించి పరిశోధనలు జరిపివున్నామని, 'సీట్లు'కు బంధింపబడకుండా వుండి, భోజనం చేసి వున్నట్లు, పనియాలు క్రోలినట్లు, నిద్రలుపోయినట్లు తెలియజేశారు.

భారత రక్షణ ప్రతినిధివర్గం

లండన్‌లో మంతనాలు

లండన్, నవంబర్ 9: భారత రక్షణప్రతినిధివర్గం బ్రిటిష్ప్రభుత్వం అధికారులతో ప్రాదేశికమైన మంతనాలను ప్రారంభించింది.

భారత వేనుకొన్న బదునంవత్సరాల రక్షణ పథకానికి సహాయం అవసరాలపై ఈ మంతనాలు సాగుతున్నాయి.

బియ్యం సప్లయి: కేరళలో విద్యార్థి ప్రదర్శనలు

జనసమూహంచే రాక పోకలకు అవరోధాలు

త్రివేంద్రం, నవంబర్ 9: విశ్వ విద్యాలయ, ఆయుర్వేద, సంస్కృత, కళాశాలల విద్యార్థులు చాలామంది వేటిఉదయం తరగతులకు గైర్ హాజరై చాలినంత బియ్యం సప్లయి చేయించాలని కోరుతూ పూరేగారు. కొందరు పాఠశాల విద్యార్థులుకూడ వారితో చేరారు. హాస్టళ్లలో చాలినంత భోజనం లభించడంలేదని ఒక కాలేజి విద్యార్థి చెప్పారు.

కొందరు విద్యార్థులు రెండు సిటీబస్సులను నిలిపివేసి వాటిపై దబదబ బాదారని తెలిసింది. నగరంలో అహారపరిస్థితి త్రీవతను ప్రభుత్వదృష్టికి తెచ్చేందుకు రేపు ప్రభుత్వ సచివాలయం ఎదుట మేయరు, డిప్యూటీ మేయరు, సభ్యులు, సత్యాగ్రహం చేయదలచారని దూరశవ్దసాధనమూలద్వారా ప్రకటించబడింది. నిన్నసాయంత్రం వివిధ రాజకీయపార్టీల సమావేశంలో ఈ నిర్ణయం జరిగినట్లు తెలిసింది.

బలరామపురం—వవ్వనంకోడ్‌మధ్య ఒకపెద్ద గుంపు రాకపోకలను ఆపివేసినట్లు వార్త అందింది. త్రిచూర్‌లోకూడా విద్యార్థులు నేడు ప్రదర్శనలు గానించారు. కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. మోటాలుసహా పంచాయతీ అధ్యక్షులు తమ గ్రామాలకు వెంటనే బియ్యం పప్పయి చేయించమని కలెక్టరుకు విన్నవించారు.

త్రివేంద్రంలో నేటి మధ్యాహ్నం వేయిమంది విద్యార్థులు సచివాలయం ఎదుట గుమికూడి "బియ్యం ఎక్కడ? మాకు బియ్యం కావాలి" అని నినాదాలు చేశారు. మెయిన్ రోడ్డుపై రాకపోకలకు అవరోధాలు కలిగించారు. దాదాపు మూడుగంటలసేపు వారిదే అక్కడ పెత్తనంగా మారింది. మందు కొండలో కూర్చుని పాటలుగోల, సాగించారు. సచివాలయ సిబ్బందికి తినుకు వెళ్లబడుతున్న టిఫిన్‌బాక్సులు లాగివేశారు. పదార్థాలుచిందర వందరవేశారు. మరికొందరు సిబ్బంది భోజనశాలలో ప్రవేశించి అక్కడ క్యారియర్లలో వుంచబడిన భోజనం కాస్తా ఖాళీచేశారు.

పోలీసులు ఇదంతా చూస్తూ వూరుకున్నారు!

విద్యార్థులప్రతినిధి ఒకరు సచివాలయంలో ప్రభుత్వ సచివోదారు శ్రీ ఆర్. ప్రసాద్‌ను కలుసుకున్నారు. అయన 24 గంటలలోగా పాస్టళ్ళకు సప్లయిలు చేయించుతామని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు విద్యార్థి గుంపులు చెదిరిపోయాయి. చాలా దుకాణాలు మీళ్ళనుచూసి షట్టర్లనుక్రిందికి దింపివేశాయి.

నగరం వెలువల వవ్వనంకోడ్‌వద్ద మెయిన్ రోడ్డుపై గుమికూడిన జనానికి కలెక్టరు అప్పటికప్పుడు కొద్దిగా సప్లయిలు అందజేసినమీదట వాళ్లు చెదిరిపోయారు.

ఎర్నాకులం జిల్లాలో అనేకచోట్ల విద్యార్థులు ప్రదర్శనలు గానించారు.

కొట్టాయంలోని పైస్కూలు, కళాశాల విద్యార్థులు గైరుహాజరై వూరేగింపుగా కలెక్టరు కార్యాలయానికి వెళ్లారు. కిల్లివలం వద్ద జనం ఒక లారీని ఆపివేసి బస్తాలు ఎత్తుకుపోయారు.

నెహ్రూనగర్ సమావేశంలో శ్రీ నందా, శ్రీ జగ్‌జీవన్‌రామ్

చైనా రష్యాలసర్దుబాటుకు కొన్ని ఏండ్లుపట్టే సూచన

మాస్కో, నవంబరు 9: చైనా, రష్యాల విభేదాల సర్దుబాటుకుగల అవకాశం గురించి ఉభయదేశాల ముఖ్యులమధ్య ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న 'రహస్యశోధన' కొన్ని ఏండ్లు పాటు కొనసాగవచ్చునని సంగతి సందర్భాలు క్షుణ్ణంగా తెలిసినవారు అభిప్రాయపడుతున్నారు.

హేహూహేమీలతోకూడిన ప్రతినిధివర్గానికి నాయకుడుగా వచ్చిన చైనాప్రధాని చౌఎన్‌లై క్రెమ్లిన్ కొత్తనాయకుల ధోరణి పరీక్షట్టే ప్రయత్నంలో వున్నట్లు భావించుతున్నారు.

చైనాతో పూర్తి వెగటెంపులకు తయారవుతున్నట్లు కనిపించిన శ్రీ క్రుశ్చేవ్ తొలగింపుతో ఉభయులమధ్య సంభాషణలకు దారి ఏర్పడిందిగాని, బేరసారాలకు ఇంకా అదను రాలేదు. చైనా నాయకులలో చెప్పుకోదగిన పార్టు ఏ ధైనా వస్తే అది అందుకు దోహదమవుతుంది.

ఉభయదేశాల అగ్రనాయకులు పెకింగులో సమావేశ మవటం గురించి వ్యాపించిన వదంతులకు ఎక్కువ విలువ ఇవ్వటంకష్టం. ఎందుచేతనంటే అటువంటిది ముందుగా ఏదో ఒక సమాధానం కుదిరితేనే సాధ్యమవుతుంది. అందుకు సుదీర్ఘమైన సంప్రతింపులు జరగటం అవసరం అవుతుంది. అవి మాసాలు, సంవత్సరాల పాటుకూడా జరగవచ్చు. ఇక ఇప్పట్లో జరిగే దల్లా ఉభయదేశాల రాజధానులకూ 'స్నేహబృందాలు' వెళ్ళి ధోరణులు తెలుసుకోవటమే కాగలదు.

చైనావారు ఈ విషయంలో తచ్చాడటానికి ఒక కారణం, అనలు ప్రస్తుత రష్యన్ 'సమష్టి నాయకత్వం' వెనుకటి ప్రయత్నంకంటే ఎక్కువకాలం నిలుస్తుందా అనేది తెల్సుకోవాలనే వుద్దేశం కావచ్చు.

1953 లో స్టాలిన్ గతించినప్పుడు శ్రీ క్రుశ్చేవ్ పార్టీ కార్యదర్శిగా శ్రీ మాలెంకోవ్ ప్రధానిగా 'సమష్టి నాయకత్వ' ప్రయత్నం ప్రారంభమైంది. రెండుసంవత్సరాల తర్వాత మార్షల్ బుల్గానిన్ ప్రధాని అయారు. తరిమిలా 1957 లో శ్రీ క్రుశ్చేవ్ ప్రధానపదవికూడా స్వీకరించారు. ఆ ప్రయత్నం ఆ విధంగా నాలుగేండ్లలోపే విఫలమయింది.

ఇక ఇప్పటి రెండవప్రయత్నం ఏమవుతుందా అనేది శ్రీయుతులు బ్రెజ్నెవ్, మికోయాన్, కొసిగిన్, పొడ్గోర్నీల చేతులలో వుంది.

'సమష్టి నాయకత్వం'

ఈ సమష్టి నాయకత్వం ఆచరణలో ఎట్లా వుండేది మొన్న క్రెమ్లిన్‌లో రెండువేల మంది అతిథులు పాల్గొన్న విందు సందర్భములో వెల్లడయింది.

శాంతియుత సహజీవనం, సోవియెట్ ప్రజాస్వామికము, కమ్యూనిస్టు ఉద్యమ ఐకమత్యం వర్ధిల్లాలన్నా శుభాకాంక్షలను ఏ ఒక్కనాయకుడోకాక వీరందరూ రక్షణమంత్రి మార్షల్ మాలినోవ్‌స్కీమొత్తం ఆరుగురువెల్లడించారు. ఒక్కొక్కరు ఒక్కొక్క విషయంపై సంగ్రహంగా మాట్లాడారు. మార్షల్ మాలినోవ్‌స్కీ మాత్రం కొంచెం దీర్ఘంగా ప్రసంగించుతూ, సోవియట్‌యూనియన్‌ను నాశనంచేయ బెదరించే సామ్రాజ్యవాదులకు హెచ్చరికలేశారు.

"జవహర్ జ్యోతి"

నెహ్రూనగర్, నవంబరు 9: కీ. శే. ప్రధాని శ్రీ నెహ్రూ, ఆశయాల సాధనకు, దేశఐక్యతకు, చిహ్నంగా 'జవహర్ జ్యోతి' 14 తేదీన తీసుకు వెళ్లాలని భారతీయ యువజన కాంగ్రెసు నిశ్చయించింది.

శ్రీ నెహ్రూ సమాధి శాంతివనంనుంచి జీవుల్లో దీనిని తీసుకువెడతారు. అక్కడ ప్రధాని శ్రీ శాస్త్రి దానిని వెలిగిస్తారు. ఆ సాయంత్రమే దానిని హైదరాబాద్‌వద్ద యు. పి. యువజన కాంగ్రెసుకు స్వాధీనం చేస్తారు. యు. పి. బీహారు, అస్సాంలమీదుగా అది జనవరిలో దుర్గాపూరుకు కాంగ్రెసు మహాసభల నాటికి చేరుకుంటుంది. అక్కడ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ దానిని స్వీకరిస్తారు. మహాసభలు పూర్తయాక తిరిగి పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, ఆంధ్ర, తమిళ, కేరళ, మైసూరు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హిమాచల ప్రదేశ్, జమ్ము — కాశ్మీరులమీదుగా ఢిల్లీకి మే 27 నాటికి చేరుతుంది. దీని మొత్తం ప్రయాణదూరం 12 వేల మైళ్లు.

బ్రిటన్‌లో హంటర్ విమానాల కొనుగోలుకు భారత సంకల్పం

భారత రక్షణ ప్రతినిధివర్గం బ్రిటన్ వెళ్ళటంలోకల ఆంతర్యంపై భావన

న్యూఢిల్లీ, నవంబరు 9: భారత విమానబలం తాలూకు ఫైటర్ "స్క్వాడ్రన్స్"కు బ్రిటిష్ విమానాలను సమకూర్చే సంకల్పంతో వాటిని సంపాదించే అవకాశాలను పరిశీలించటానికి చవాన్ బృందం లండన్‌లో పూనిక వహించ నచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలు పేర్కొంటున్నారు.

హాకర్ హంటర్ ఫైటర్లలో ఇటీవలచేయబడిన కొన్ని మార్పులను పరిశీలించి, ఆయుధ సహాయ కార్యక్రమంక్రింద అటువంటి విమానాలను కొద్దిగా భారత్‌కిచ్చేందుకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రయత్నాలు జరగవచ్చు.

మిగ్‌విమానాల రవాణా పూర్తయ్యేంతవరకు ఏవి గడువుకునే ప్రాతిపదికగా ఈ చర్య తీసుకుంటున్నారని అంటున్నారు. రష్యన్ ఫైటర్లు తాలూకు మొదటిజట్టు విమానాలు వచ్చే జనవరిలో ఇక్కడకు రాగలవని ఇటీవల అందిన సూచనలనుబట్టి తెలుస్తున్నది.

మూడు స్క్వాడ్రన్లు మిగ్ విమానాలను భారత్‌కు సమకూర్చడం రష్యా ఫ్యాక్టరీల ఉత్పత్తి కార్యక్రమంపై ఆధారపడిఉంటుంది. మిగ్‌విమానాలు వచ్చేంతవరకు హంటర్ విమానాలతో పని చేయించుకోవచ్చును.

శ్రీ చవన్‌కాని, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికాని 'లైట్నింగ్' సూపర్—జెట్ ఫైటర్లు కొనుగోలుకు ప్రయత్నంచేసే మాచవలేలేవు.

శిక్షణకు అనువైనటువంటి కొన్ని హంటర్ విమానాలను కూడా బ్రిటన్‌వద్దనుండి సంపాదించటానికి ప్రయత్నం జరుగవచ్చును.

సాంకేతికమైన ఒప్పందాలు

ప్రపంచ సఖ్యతాస్థానకు ఉపకరిస్తాయని ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబరు 9: ఆర్థికజీవనంపై ప్రభావం వుండేసాంకేతికవిషయాలలో అంతర్జాతీయ ఒప్పందాలు ప్రపంచ ప్రజలమధ్య సఖ్యతను పెంచి, ఏకప్రపంచ వ్యవస్థనిర్మాణానికి రాజనీతివేత్తలుచేస్తున్న ప్రయత్నాలకు తోడ్పడగలవని, ఉపరాష్ట్రపతి జకీర్ హుస్సేన్ అన్నారు.

అంతర్జాతీయ ప్రమాణ నిర్ణయసంస్థ 6వ మహాసభలో శ్రీ హుస్సేన్ ప్రారంభోపన్యాసం చేశారు.

ఇతరదేశాలవారా ఈ దేశస్థులా అంటూ అయిదువందలమంది ఈ మహాసభకు హాజరవుతున్నారు.

శ్రీ హుస్సేన్ తమ ప్రసంగంలో వివిధ దేశాలమధ్య వస్తువులు వగైరా పూర్తిస్థాయిలో సక్రమంగా జరిగేందుకు ఒకవద్ధతిని రూపొందించటంలో ఈ సంస్థచేసిన కృషిని ప్రశంసించారు. ఇటువంటి కృషిమీదనే ప్రపంచ శాంతిసౌభాగ్యాలు ఆధారపడివుంటాయన్నారు.

మహాసభ ప్రారంభంలో జవాహర్‌లాల్ నెహ్రూ, హెచ్. సి. దాసన్నలకు జోహారు అర్పించబడినాయి.

ఇద్దరు కొత్తగవర్నర్లు

న్యూఢిల్లీ, నవంబర్ 9: మహారాష్ట్ర గవర్నర్‌గా డా. పి. వి. చరియన్, మధ్యప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ కె. సి. రెడ్డి నియమించబడినారు. ఇట్లాఅని నేడు రాష్ట్రపతి భవనం నుంచి ఒక ప్రకటన వెలువడింది.

డా. చరియన్ నవంబరు 20 వ తేదీన పదవిని స్వీకరించవచ్చునని తెలియవస్తున్నది.

మధ్యప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ రెడ్డి ఈ సంవత్సరం చివరలో పదవిని స్వీకరించవచ్చునని తెలుస్తున్నది.

అమ్మకము
సెయిలర్స్ టుబాకో క్యూరోమీటర్
ఇప్పుడే వచ్చినది. కావలసినవారు వెంటనే మాకు వ్రాయండి.
బి. ఎస్. & ఎఫ్. మార్ట్,
"పేపర్ కార్నర్"
113, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1

నిర్మొహమాటముగాను
ఆకర్షణీయముగాను వ్రాయుటకు
పిలట్
పాంటెన్ పెన్ సిరాలు
ఇండస్ట్రియల్ రిసెర్చ్ కార్పొరేషన్
మద్రాసు-41


మీ దగ్గు త్వరగా పోవును
పాలి మరియు గొంతుగ నొప్పికి
పెప్సు
మీరు తీసుకోండి
పెప్సును వచ్చరించి, నొప్పిని నివారించే చర్యతో జరుపునట్టి అందరి శమనకరమైన ఆనందులను పొందండి. అవి గొంతుగ నొప్పి, బ్రాంకైటిస్ దగ్గు మరియు ఆటలను గరిగించే క్రిములను చంపుటకు సహాయపడును. పెప్సు త్వరగా నివారణను గలిగించును.

ఇందులో హానికరమైన ఓషధులు లేవు. పిల్లలకు మరికంగా ఇవ్వదగ్గవి
బ్రాంకైటిస్, గొంతుగ నొప్పి, పడిశెము, అదికి కవము, జబ్బులు మరియు దగ్గులనను త్వరగానివారించును
ఇండియా వ్యాధులందు జబ్బుపడుచున్నవి.
వి. ఆర్. పుల్‌పోర్ట్ (ఇండియా) ప్రైవేట్ లి.
డిస్ట్రిబ్యూటర్:
ఆంధ్రప్రదేశ్: మెసర్స్ వినోద్ & కంపెనీ, పి. బి. బాక్సు 148, హైదరాబాదు-12.

ఋతుక్రమం ఆలస్యమైతే?
విహారపదవద్దు ప్రఖ్యాతిగాంచిన దేవిపిల్సు వాడండి
పుంత్రకోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు పిలు.రు॥
సగంకోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు పిలు.రు॥
ప్రతి దోసు పరిశోధనను

దేవిపిల్సు, ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధితోకూడిన, లేక అగపోయినబహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును
1 అల్పసంఖ్యగల్గిన శిశ్రముగానను, ఉమోఘముగానను పనిచేయును
2 ప్రస్తుతిలేమ లక్షణములను ఎల్లవేళ కలిగించును
MFRS: SEENU & CO. MADRAS-21
మెసర్స్. పాలవనల్లి గంగరాజు & కంపెనీ, మెయిన్ రోడ్, తుని (తూ॥గో॥ జిల్లా)
మెసర్స్. పిరమౌంట్ మెడికల్ స్టోర్సు, విశాఖపట్నం—1.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras: 29766, 29767 & 21747 Hyderabad: 42703.